ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కడప
జిల్లా వార్తలు
5
ఆదివారం 1 జూన్ 2025



93 శాతం పింఛన్లు పంపిణీ



పింఛన్లు పంపిణీ చేస్తున్న డీఆర్‌డీఏ పీడీ రాజ్యలక్ష్మి

కడప ఎన్టీఆర్ సర్కిల్, మే 31 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో జిల్లా 93 శాతం ప్రగతి సాధించింది. జూన్ 1న ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగా శనివారమే పింఛన్ల పంపిణీ చేపట్టారు. ఉదయం నుంచి లబ్ధిదారులకు వారి ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లు అందజేశారు. డీఆర్‌డీఏలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పింఛన్ల విభాగం ఏపీడీ వీణా వెంకటేశ్వరప్రసాద్ నేతృత్వంలో మానిటరింగ్ టీం పర్యవేక్షించింది. డీఆర్‌డీఏ పీడీ డాక్టర్ రాజ్యలక్ష్మి లబ్ధిదారులకు పింఛన్లు అందించారు. జిల్లాలో 21 రకాల పింఛన్లకు సంబంధించి 2,54,906 మందికి రూ.110.66 కోట్లు విడుదల అయ్యాయి. శనివారం సాయంత్రం 7గంటల సమయానికి 2,37,002 మందికి రూ.102.51 కోట్లు పంపిణీ చేశారు.

యోగా ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



స్టేడియంలో పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీధర్

కడప స్పోర్ట్స్, మే 31 (ఆంధ్రజ్యోతి): నగరంలోని వైఎస్సార్ క్రికెట్ స్టేడియంలో ఆదివారం జరగనున్న యోగాంధ్ర కార్యక్రమ ఏర్పాట్లను కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ శనివారం పరిశీలించారు. స్టేడియం లోపల స్టేజీ, యోగా చేసే ప్రాంగణాన్ని పరిశీలించి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. 30 సెక్టార్లుగా విభజించుకుని వంద మందికి ఒక అధికారిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే స్టేడియంలోని నాలుగువైపుల తాగునీటి వసతి కల్పించాలన్నారు. మెడికల్ టీం, అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు పక్కాగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కుటుంబాలను, పిల్లలను యోగా కార్యక్రమంలో భాగస్వాములు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోజ్‌కుమార్‌రెడ్డి, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, డీఈవో షంషుద్దీన్, మెప్మా పీడీ కిరణ్‌కుమార్, డీఆర్‌డీఏ ఇన్‌చార్జి పీడీ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.


రైలుకింద పడి ఏఎస్సై ఆత్మహత్య

7

చదువు పేరు చెబితేనే మధ్యతరగతి ప్రజలకు చెమటలు పడుతున్నాయి. బండెడు ఖర్చులు వారికి దడ పుట్టిస్తున్నాయి. జూన్ నెల ప్రారంభం అయిందంటే వారిలో ఆందోళన మొదలవుతుంది. ఏటా పెరుగుతున్న పాఠశాల ఫీజులు.. అవసరం ఉన్నా లేకున్నా తప్పక కొనాల్సిన బండెడు పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్, బూట్లు, టిఫెన్ బాక్సుల ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. చివరకు చదువులే భారంగా మారుతున్నాయి. నర్సరీ మొదలు కళాశాల విద్య వరకు వేలాది రూపాయలు ధారపోసి చదువులు కొనుక్కోవాల్సి వస్తోంది. ప్రతి ఏడాది ఐదు నుంచి పది శాతం వరకు ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఈ ఏడాది ధరలు మరీ ఎక్కువగా ఉన్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.



బ్యాగులు కొంటున్న విద్యార్థులు



జూన్.. భయం

- ఏటా పెరుగుతున్న పుస్తకాలు, యూనిఫామ్ ధరలు
- తల్లడిల్లుతున్న తల్లిదండ్రులు

కడప ఎడ్యుకేషన్, మే 31 (ఆంధ్రజ్యోతి): గతంలో ఎన్నడూ పెరగినంతగా ఈ ఏడాది నోటు పుస్తకాల ధరలు పెరిగాయి. 'క్లాస్‌మేట్' ఒక నోటు బుక్కు గతేడాది రూ.50ఉండగా ఈ ఏడాది రూ.70 అయింది. ఏడాదిలో ఒక్కసారిగా రూ.20 పెరిగింది. మిగతా కంపెనీల నోటు పుస్తకాలపై కూడా రూ.5 నుంచి రూ.10 వరకు పెరిగింది. కొన్ని పాఠశాలల్లో కేవలం 'క్లాస్‌మేట్' నోటు పుస్తకాలు మాత్రమే కొనుగోలు చేయాలని సూచిస్తున్నారు. అలాగే పాఠ్యపుస్తకాల ధరలు కూడా ఐదుశాతం పెరిగాయి.



నోటుబుక్కులు కొంటున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

జూన్‌లో ఆర్థిక ఇబ్బందులే

జూన్ నెల వచ్చిందంటే విద్యార్థుల తల్లిదండ్రుల్లో గుబులు మొదలవుతుంది. ఏటా పెరుగుతున్న స్కూల్ ఫీజులు, పుస్తకాల ధరలు తలుచుకుంటే ఆందోళన పెరుగుతోంది. ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు చుక్కలనంటాయి. సౌకర్యాల మాట ఎలా ఉన్నా వేలాది రూపాయల ఫీజులు తల్లిదండ్రులకు భారంగా మారాయి. పరీక్షలయ్యాక విద్యార్థులకు సెలవులు వస్తాయి. సెలవులు పూర్తవుతున్నాయంటే తల్లిదండ్రులకు అసలైన పరీక్ష మొదలవుతుంది. మరో 12 రోజుల్లో బడిగంట మోగనుంది. సెలవులు ముగిశాక పాఠశాలలు తెరవనున్న తరుణంలో పేద, మధ్యతరగతి తల్లిదండ్రులు ఆర్థిక పరీక్షకు సిద్ధమవుతున్నారు. స్కూల్ ఫీజులు, పుస్తకాలు, యూనిఫామ్స్, బ్యాగులతో పాటు ఇతర ఖర్చులు వారిని కలవర పరుస్తున్నాయి. వీటితో పాటు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు ధరల విపరీతంగా పెరగడంతో ఆందోళన చెందుతున్నారు. సరైన ఆర్థిక స్తోమత లేని వారు అప్పుల కోసం పక్క చూపులు చూస్తున్నారు.

యూనిఫాం ధరలూ అంతే

జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలు వీధికి ఒకటి చొప్పున ఉన్నాయి. విద్యార్థులు తప్పనిసరిగా యాజమాన్యాలు సూచించిన యూనిఫాంనే ధరించాలి. వాటి ధరలు కూడా చుక్కల్లో ఉన్నాయి. గత ఏడాది నర్సరీ విద్యార్థి యూనిఫాం ధర రూ.400 ఉంటే ఈ ఏడాది రూ.500 అయింది. అబ్బాయిల షూ, ప్యాంట్.. అమ్మాయిల యూనిఫామ్స్ దాదాపు ఒకే ధర ఉంటున్నాయి. ఒక విద్యార్థికి కనీసం రెండు జతలు కొనాల్సిందే. జిల్లా కేంద్రంతో పాటు పలు మున్సిపాలిటీలలో వస్త్రదుకాణాల్లో రెడిమేడ్ దుస్తులు అందుబాటులో ఉన్నాయి. ఆయా పట్టణాల్లో డిమాండ్‌ను బట్టి అక్కడి దుకాణదారులే ధరలు నిర్ణయిస్తారు. దుకాణదారులతో పాఠశాల యాజమాన్యాలకు కూడా లింకులు ఉంటాయి. మరికొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు వస్త్రాన్ని కొని కుట్టించుకుంటున్నారు.

బూట్ల ధరలు పైపైకి

విద్యార్థులు ఉపయోగించే బూట్ల ధరలు ఏటా పెరుగుతున్నాయి. పలు పాఠశాలలు తప్పనిసరిగా బ్రాండెడ్ బూట్లు కొనుగోలు చేయాలని గట్టిగా చెబుతున్నారు. గత సంవత్సరం బూట్లు చిన్న పిల్లలకు రూ.300 ఉండగా ఈ ఏడాది అది రూ.100 వరకు పెరిగాయి. ఉన్నత పాఠశాల విద్యార్థులవి రూ.400పైనే ఉంది. ప్రముఖ సంస్థల బూట్ల ధరలు 5 నుంచి 10శాతం వరకు పెరిగాయి.



అమ్మకానికి సిద్ధంగా ఉన్న షూలు

మోడల్స్ బట్టి బ్యాగుల ధరలు

నర్సరీ నుంచి పదో తరగతి విద్యార్థుల వరకు అందరికీ పుస్తకాలు, బ్యాగులు అవసరమే. మార్కెట్‌లో చిన్నారులను ఆకర్షించేలా వివిధ ఆకృతుల్లో రంగురంగుల్లో బ్యాగులు అందుబాటులో ఉన్నాయి. అదే 6వ తరగతి నుంచి పదో తరగతి వారికైతే వారి మోతకు తగ్గట్లు నాణ్యత గల బ్యాగులు తీసుకోవాల్సి ఉంటుంది. చిన్నపిల్లలకు రూ.250 నుంచి బ్యాగులు మొదలవుతున్నాయి. మంచిదంటే రూ.1000కి పైగా పెట్టాల్సిందే. ఈ ఏడాది బ్యాగుల ధరలు రూ.300 నుంచి రూ.500 వరకు పెరిగాయి. మంచి కంపెనీలకు చెందిన బ్యాగులు కావాలంటే తప్పనిసరిగా రూ.2వేల కంటే ఎక్కువ రేట్లతో ఉన్నాయి. ఈ లెక్కన సగటున ఒక్కో విద్యార్థిపై రూ.5వేల నుంచి రూ.10వేల వరకు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

తిరుమల ఎక్స్‌ప్రెస్ రైలు గుంతకల్లు వరకు పొడిగింపు

ఎర్రగుంట్ల/ కొండాపురం, మే 31 (ఆంధ్రజ్యోతి): తిరుమల ఎక్స్‌ప్రెస్ రైలు (ట్రైన్ నెంబర్18521/18522)ను జూన్ 2 నుంచి గుంతకల్లు వరకు పొడిగించినట్లు ఎర్రగుంట్ల రైల్వేస్టేషన్ సూపరింటెండెంట్ మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు కడప నుంచి గుంతకల్లు వరకు ఈ ట్రైన్‌ను స్పెషల్ ట్రైన్ (నెంబర్ 07521 /07522) గా ట్రీట్ చేస్తూ రైల్వేశాఖ ఉత్తర్వులు జారీచేసింది. విశాఖపట్నం నుంచి కడపకు ఉదయం 7..45 గంటలకు చేరుకుని ఎర్రగుంట్ల, కొండాపురం, తాడిపత్రి, గుత్తి మీదుగా గుంతకల్లుకు ఉదయం 11.15కు చేరుతుంది. తిరిగి గుంతకల్లులో మధ్యాహ్నం 1.30కి బయలుదేరి కడపకు సాయంత్రం 5.15 కు చేరుకుంటుంది. అక్కడి నుంచి విశాఖపట్నం వెళుతుంది. గతంలో కడప-కొండాపురం మధ్య ఖాళీగా వెళ్లే ఈ రైలుకు ఎర్రగుంట్ల, కొండాపురం రైల్వేస్టేషన్‌లలో స్టాపింగ్ ఇవ్వాలని 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనాలు ప్రచురించింది. అంతేకాకుండా స్టాపింగ్ కోసం ప్రజాప్రతినిధులు, పలు ప్రజాసంఘాలు రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఒత్తిడి తెచ్చారు. దీంతో ఈ రైలును కడప నుంచి గుంతకల్లు వరకు పొడిగించడంతో పాటు ఎర్రగుంట్ల, కొండాపురం, తాడిపత్రి, గుత్తి, గుంతకల్లు రైల్వేస్టేషన్‌లలో స్టాపింగ్ ఇస్తూ రైల్వేశాఖ ఉత్తర్వులు జారీచేసింది. దీంతో జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వాడీవేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రొద్దుటూరు, మే 31 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వాడీవేడిగా సాగింది. గంగమ్మ దేవళం వీధిలో మున్సిపల్ స్థలాలు ఆక్రమించి గదుల నిర్మాణాలు చేపడుతున్నా, తాత్కాలిక కూరగాయల మార్కెట్‌లో అక్రమంగా షెడ్ల నిర్మాణం చేపట్టినా, శివాలయం సర్కిల్లోని మున్సిపల్ స్థలంలో కంటైనర్లు పెట్టి పాల వ్యాపారాలు చేస్తున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ మున్సిపల్ వైస్ చైర్మన్లు ఖాజా, బంగారురెడ్డి అధికారులపై తీవ్రంగా మండిపడ్డారు.

శనివారం ఉదయం 10.30 గంటలకు మున్సిపల్ సభాభవనంలో చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైస్ చైర్మన్లు మాట్లాడుతూ గంగమ్మదేవళం వీధిలోని మున్సిపాలిటీ స్థలంలో అక్రమంగా గదులు నిర్మిస్తుంటే ఎందుకు అధికారులు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు. ఇందుకు కమిషనర్ మల్లికార్జున స్పందిస్తూ ఆ ఖాళీ స్థలానికి హక్కుదారులు ఎవరని తహశీల్దారును మళ్లీ నివేదిక కోరి చర్యలు తీసుకుంటామన్నారు. తాత్కాలిక మార్కెట్‌లో అక్రమంగా వేసిన షెడ్డును వెంటనే తొలగించాలని వైసీపీ కౌన్సిలర్లు పట్టుబట్టారు. ఇందుకు కమిషనర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే వచ్చాక మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే శివాలయం సర్కిల్లో కంటైనర్‌ను కూడా వెంటనే తొలగించాలని పట్టుబట్టారు. అది కూడా వారంలో తొలగిస్తామని కమిషనర్ తెలిపారు. అజెండాలోని 5వ అంశం నుంచి 36వ అంశాల వరకు టెండరు ఆమోదం కోసం, 15 ఫైనాన్స్ పనులు టెండర్ అయినవి కౌన్సిల్‌ముందు ఉంచారు. వాటిలో 10 శాతంకంటే తక్కువ లెస్‌కు వేసిన టెండర్లు రద్దు చేయాల్సిందే అని వైసీపీ కౌన్సిలర్లు పట్టుబట్టారు. ఇందుకు మున్సిపల్ ఇంజనీర్ ప్రభాకర్‌దాస్ స్పందిస్తూ ఈ టెండర్ వర్కులన్నీ 15వ ఫైనాన్స్ లోనివని వీటిని రద్దుచేస్తే అభివృద్ధి కుంటుపడుతుందని విన్నవించినా వైసీపీ నేతలు అంగీకరించలేదు. చివరకు కమిషనర్ విజ్ఞప్తిమేరకు మూడు అంశాలు మినహా తక్కినవన్నీ 10 శాతం తక్కువ ఉన్నవాటిని రద్దు చేస్తున్నట్లు చైర్‌పర్సన్ ప్రకటించారు.

మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ వర్కర్లు కొందరు అనారోగ్యంతో పనులు చేయలేమని తమ పిల్లలు ఆ పనులు చేసే అవకాశం కల్పించాలని పెట్టిన అంశాన్ని మానవతా దృక్పథంతో ఆమోదిస్తున్నాని వైసీపీ కౌన్సిలర్లు ప్రకటించారు. టీడీపీ కౌన్సిలర్ వంగనూరు మురళీధర్‌రెడ్డి ఈ అంశం వాయిదా వేయాలని కోరారు. కానీ మెజారిటీ వైసీపీ సభ్యులు ఓటింగ్ పెట్టుకొని ఆ అంశాలను ఆమోదించుకున్నారు.

నేటి నుంచి చౌకదుకాణాల్లో రేషన్ పంపిణీ

- 60 ఏళ్ల పైబడ్డ వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దకే సరుకులు



(కడప-ఆంధ్రజ్యోతి): వైసీపీ హయాంలో ప్రజా పంపిణీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ఎన్నో ఏళ్లుగా డీలర్ల ద్వారా రేషన్ సరుకులను అందిస్తూ వచ్చేవారు. అయితే డోర్ డెలివరీ పేరిట ఈ వ్యవస్థకు జగన్ మంగళం పాడి ఎండీయూ వాహనాలను తీసుకువచ్చారు. పోనీ వాటి ద్వారా ఇంటింటికీ రేషన్ సరుకులను అందించారా అంటే.. ఏమీ లేదు. వీధిలో ఓ చోట బండి పెడితే అక్కడకు వచ్చి సరుకులు తీసుకోవాలి. ఎప్పుడు బండి వస్తుందో, ఎప్పుడు ఎక్కడ ఉంటుందో తెలియని పరిస్థితి. ప్రతి నెలా 10వ తేదీలోపు ఆ బండి కోసం ఎదురు చూసే పరిస్థితి. కూలీ నాలీ చేసుకుంటే కానీ పూట గడవని కుటుంబాలు జగన్ నిర్వాకం వల్ల చాలా అవస్థలు పడేవారు. ఆ రేషన్ కోసం పనులు వదులుకుని ఎదురుచూసే పరిస్థితి దాపురించింది. రేషన్ బియ్యం పక్కదారి పట్టడానికి కూడా ఎండీయూ వాహనాలే ప్రధాన కారణమని ఆరోపణలుండేవి. బియ్యం పంపిణీ చేయకుండానే కార్డుదారులకు డబ్బులు ఇచ్చేసి వాటిని బ్లాక్ మార్కెట్‌కు తరలించేవారు. ఈ విధానంపై తీవ్ర విమర్శలు వచ్చాయి.

ఈ నేపథ్యంలో చంద్రబాబు సర్కారు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపు మళ్లీ పాత విధానంలో డీలర్ల ద్వారా రేషన్ పంపిణీ చేయనున్నారు. ఆదివారం జిల్లా వ్యాప్తంగా డీలర్ల ద్వారా రేషన్ పంపిణీ చేసే కార్యక్రమం మొదలుకానుంది. దీనిని అట్టహాసంగా ప్రారంభించనున్నారు. జిల్లాలో 5.86 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. 1724 రేషన్ షాపుల ద్వారా పంపిణీ మొదలుకానుంది. ప్రతిరోజూ ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు తిరిగి సాయంత్రం 4 నుంచి 8గంటల వరకు చౌక దుకాణాలు తెరిచి ఉంటాయి. ఆ సమయంలో కార్డుదారులు సరుకులు తెచ్చుకోవచ్చు. ఇక వికలాంగులు, 65 ఏళ్లు పైబడ్డ వృద్ధులకు 5వతేదీలోపు నేరుగా డీలర్లే డోరుడెలివరీ ద్వారా ఇంటి వద్దకే అందించనున్నారు. ఈ విధానం వల్ల కూలీ నాలీ చేసుకునే పేదలకు అనువుగా ఉంటుంది. ఒకవేళ చేతిలో డబ్బులు లేకపోయినా డీలర్ల వద్ద అప్పుచేసి మరీ సరుకులు తీసుకోవచ్చు.

ప్రత్యేక నిఘా

రేషన్ బియ్యం ఇతర సరుకులు పక్కదారి పట్టకుండా ఉండేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిఘా ఉంచింది. ఇందుకోసం పౌరసరఫరాల యాప్‌ను తీసుకువచ్చింది. దీంతో రేషన్‌షాపు, డీలరు, ఏరియా అన్నీ నమోదు చేస్తారు. ఏ షాపునకు ఎన్ని కార్డులున్నాయి, ఎంత రేషన్ కేటాయింపు, ఎంతమంది తీసుకున్నారు అన్న సమాచారం అందుబాటులో ఉంటుంది. దాదాపు నాలుగేళ్ల తరువాత మళ్లీ పాత వ్యవస్థ అందుబాటులోకి రావడంతో ఆర్భాటంగా ప్రారంభించనున్నారు. పోర్టబిలిటీ సౌకర్యం అందుబాటులో ఉండడంతో కార్డుదారులు ఏ షాపు నుంచి అయినా ఎక్కడైనా రేషన్ తీసుకోవచ్చు. ఇది కూలీనాలీ చేసుకునే పేదలకు వరంలాంటిది.



ఎన్నాళ్లు ఎదురుచూడాలి?

- ఆరు నెలలుగా అందని వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు

పులివెందుల, మే 31 (ఆంధ్రజ్యోతి): పులివెందుల డివిజన్‌లో విద్యుత్ కనెక్షన్ల కోసం విపరీతమైన డిమాండ్ ఉంది. కృష్ణాజలాలు వచ్చి భూగర్భజలాలు పెరగడంతో రైతుల నుంచి డిమాండ్ పెరిగింది. ఒక్క పులివెందుల డివిజన్‌లోనే దాదాపు 600 మంది రైతులు విద్యుత్ కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు డబ్బు చెల్లించినా ఆరు నెలలుగా అవి రైతు దరికి చేరలేదు. దీంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు.

పులివెందుల నియోజకవర్గంలోని ఏడు మండలాల రైతాంగం వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. ఆరునెలలుగా విద్యుత్ కనెక్షన్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని అందుకు సంబంధించిన విధివిధానాలు పూర్తిచేసి డబ్బులు కూడా చెల్లించారు. అయినా నేటికీ విద్యుత్ కనెక్షన్లు రైతులకు అందలేదు. జిల్లాలో మిగతా నియోజకవర్గాలతో పోలిస్తే వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు పులివెందులలో డిమాండ్ ఎక్కువగా ఉంది. కృష్ణాజలాలతో అటు పైడిపాళెంలోను, ఇటు సీబీఆర్‌లోను నీరు పుష్కలంగా ఉంది. ఈ నీరు కాల్వల ద్వారా పంట పొలాలు తడిపే పరిస్థితి లేదు. ఈ నీటిని ప్రధాన కాల్వలు, వాగులు, వంకల ద్వారా చెరువులను, కుంటలను నింపుతున్నారు. దీనితో భూగర్భజలాలు పెరిగాయి. ఎంతలా అంటే 1000 అడుగులు బోరు వేసినా ఒకప్పుడు నీరు పడేది కాదు. ఇప్పుడు 400 అడుగుల బోరు వేస్తే నీరుపడుతోంది. అందులోనూ రెడు మూడు సంవత్సరాలుగా అరటి పంటకు మంచి ధర పలుకుతోంది. దీంతో అరటి సాగుకు రైతులు మక్కువ చూపుతున్నారు. నూతనంగా బోర్లు తవ్వడం, బోరుబావుల కింద పంటల సాగుకు రైతులు ఉపక్రమిస్తున్నారు. దీనితో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు డిమాండ్ పెరిగింది.

ఆరునెలలుగా ఎదురుచూపు

రైతులు వ్యవసాయ కనెక్షన్ల కోసం ఆరు నెలలుగా ఎదురుచూస్తున్నారు. పులివెందుల నియోజకవర్గంలోని లింగాల, సింహాద్రిపురం, తొండూరు, వేముల, వేంపల్లె తదితర మండలాల్లో విద్యుత్ కనెక్షన్లకు డిమాండ్ ఎక్కువగా ఉంది. అందులోను లింగాల, సింహాద్రిపురం మండలాల్లో విపరీతమైన డిమాండ్ ఉందని సాక్షాత్తు ట్రాన్స్‌కో అధికారులే చెబుతున్నారు. ప్రతిరోజు సింహాద్రిపురం, లింగాల మండలాల నుంచి పది నూతన వ్యవసాయ కనెక్షన్ల కోసం దరఖాస్తులు వస్తున్నాయంటున్నారు. రైతులు బోరుబావులు తవ్వినా విద్యుత్ కనెక్షన్ రాకపోవడంతో పంటలు సాగు చేయలేక నిరుత్సాహపడుతున్నారు.



వేముల సబ్‌స్టేషన్‌కు ఇటీవల వచ్చిన ట్రాన్స్‌ఫార్మర్లు

ట్రాన్స్‌ఫార్మర్ల కొరత

విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలంటే ముందుగా ఉన్న విద్యుత్ లైన్ నుంచి నూతనంగా ఏర్పాటుచేసిన బోరు వరకు 11కేవీ విద్యుత్ లైన్ ఏర్పాటుచేసి అక్కడ రైతుకు అవసరమైన 25కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటుచేస్తారు. ట్రాన్స్‌కో నుంచి ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు తదితర సామాగ్రి సరఫరా లేదని అంటున్నారు. దీంతో ట్రాన్స్‌ఫార్మర్ల కొరత ఉందని అంటున్నారు. అయితే ప్రస్తుతం లభ్యత ఉందని త్వరలోనే రైతులకు అందిస్తామని విద్యుత్ అధికారులు చెబుతున్నారు. ఎప్పటికి అందిస్తారన్నది రైతులకు అంతుచిక్కడం లేదు.

ప్రతి రైతుకు విద్యుత్ కనెక్షన్ ఇస్తాం

వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకోసం రైతుల నుంచి డిమాండ్ ఉంది. ఎక్కువ డిమాండ్ ఉన్నందున కొంత ఆలస్యమైంది. ప్రస్తుతం 500 విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటుచేయాల్సి ఉంది. ట్రాన్స్‌ఫార్మర్ల కొరత గతంలో ఉండేది. ప్రస్తుతం ట్రన్స్‌ఫార్మర్ల కొరత లేదు. ఆయా సబ్‌స్టేషన్లకు ట్రాన్స్‌ఫార్మర్లు తరలించాం కండక్టర్ తదితర సామాగ్రి కొంతమేర రావాలి. అవి వస్తూనే ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు వేగంగా సాగిస్తాం. దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు కనెక్షన్ ఇస్తాం.

- ప్రసాద్‌రెడ్డి, డీఈ, పులివెందుల

ట్రిపుల్ ఐటీ దరఖాస్తులకు 10 వరకు గడువు పెంపు

వేంపల్లె, మే 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఆర్జీయూకేటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇడుపులపాయ, నూజివీడు, ఒంగోలు, శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీల్లో చేరేందుకు దరఖాస్తు గడువును జూన్ 10వ తేదీ వరకు పెంచినట్లు రిజిస్ట్రార్ అమరేంద్రకుమార్ సంద్ర తెలిపారు. ఈ ఏడాది 10వ తరగతి పాసైన విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు కాగా ఏప్రిల్ 27 నుంచి మే 19 వరకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఇచ్చారు. 4,400 సీట్లకు గాను 48,850 దరఖాస్తులు వచ్చాయి. రీవాల్యుయేషన్, రీకౌంటింగ్ ఉందని దరఖాస్తు గడువు పెంచాలని తల్లిదండ్రులు, వివిధ వర్గాల నుంచి విజ్ఞప్తులు రావడంతో ఈ మేరకు ఆర్జీయూకేటీ నిర్ణయం తీసుకుంది. జూన్ 2 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇచ్చారు. జూన్ 10 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని రిజిస్ట్రార్ తెలిపారు. పూర్తి వివరాలకు ఆర్జీయూకేటీ వెబ్‌సైట్‌ను సందర్శించాలని విజ్ఞప్తి చేశారు.

7న థీమ్ పార్కు వద్ద యోగా

థీమ్ పార్కును పరిశీలించిన కలెక్టర్ శ్రీధర్



108 విగ్రహం వద్ద స్థల పరిశీలన చేస్తున్న కలెక్టర్

రాజంపేట టౌన్, మే 31 (ఆంధ్రజ్యోతి) : రాజంపేట మండలంలోని బోయనపల్లె వద్ద ఉన్న అన్నమయ్య థీమ్‌పార్కును శనివారం కలెక్టర్ చామకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రతో కలిసి పరిశీలించారు. చారిత్రాత్మక ప్రదేశాల్లో యోగా కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 7న అన్నమయ్య 108 అడుగుల విగ్రహం వద్ద యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాజంపేట తహశీల్దారు పీర్‌మున్నీ, ఎంపీడీవో వరప్రసాద్‌లతో కలిసి యోగా ఏర్పాట్లకు స్థలం పరిశీలించారు. ఈ పార్కులో ఎంతమంది కూర్చుని యోగా చేయవచ్చని స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. అందుకు తగిన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని ఎంపీడీవో, తహశీల్దార్‌లను ఆదేశించారు. ఈ ప్రాంతంలో అన్నమయ్య సంకీర్తనలు పాడేవారు ఎవరైనా ఉంటే వారిని ఆహ్వానించి వారి చేత అన్నమయ్య సంకీర్తనలు ఆలపిస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. కళాకారులు లేనిపక్షంలో మైకు ద్వారా అన్నమయ్య సంకీర్తనలు ప్లే చేయాలని తెలిపారు. యోగా కార్యక్రమానికి అన్నిశాఖల అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

సౌమ్యనాథస్వామిని దర్శించుకున్న కలెక్టర్

నందలూరు, మే 31 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి అన్నమయ్య జిల్లాలో ప్రసిద్ధిగాంచిన చారిత్రాత్మక శ్రీ సౌమ్యనాథస్వామిని జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ శనివారం దర్శించుకున్నారు. రాజంపేట వ్యవసాయ మార్కెట్‌కమిటీ మాజీ అధ్యక్షులు యెద్దల విజయసాగర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్రను వివరించారు. అనంతరం పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చక్రాల సాయినాథ్, టీఎన్ఎస్ఎఫ్ వేణు, టీడీపీ నాయకులు మోడపోతుల రాము, తహసిల్దారు పుల్లారెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు అందచేసిన కలెక్టర్



వృద్ధురాలికి పింఛన్ అందచేస్తున్న కలెక్టర్ శ్రీధర్

రాజంపేట టౌన్, మే 31 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తాళ్లపాక గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి స్వయంగా పింఛన్లు పంపిణీ చేశారు. ప్రతి నెలా ఒకటో తేదీ పింఛన్లు ఇస్తున్నారా లేదా? పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు ఎవరైనా డబ్బులు ఇవ్వమని అడుగుతున్నారా? మీకు ప్రతినెలా ఒకటో తేదీ ఎంత పింఛను ఇస్తున్నారని లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారందరికీ ప్రతినెలా 4 వేల రూపాయలు పింఛను ప్రభుత్వం ఇస్తోందని తెలిపారు. ఇందులో ఒక్క రూపాయి తక్కువ వచ్చినా వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఆదివారం సెలవు కాబట్టి ఒక్క రోజు ముందే 31వ తేదీ పింఛన్లను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో వరప్రసాద్, తహసిల్దారు పీర్ మున్నీ, పంచాయతి కార్యదర్శి చలపతి, పింఛను పంపిణీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో ఫస్ట్

రాయచోటి (కలెక్టరేట్), మే 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఫస్ట్ ప్లేస్‌లో నిలిచిందని డీఆర్‌డీఏ ఇన్‌చార్జి పీడీ సత్యనారాయణ తెలిపారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పింఛన్ల కార్యక్రమాలు సచివాలయ సిబ్బంది ద్వారా ఉదయం 6 గంటలకే ప్రారంభమైనట్లు ఆయన తెలిపారు. శనివారం సాయంత్రానికి 94.37 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. సచివాలయ సిబ్బందిని ఆయన అభినందించారు.

అందరిదీ అదే గోల..!

- అభివృద్ధి జరగలేదని ఆవేదన
- మున్సిపల్ మీట్‌లో కౌన్సిలర్ల నిరసన
- సీజనల్ వ్యాధులతో జాగ్రత్త : చైర్‌పర్సన్ మనూజ



మాట్లాడుతున్న కమిషనర్ ప్రమీల, చిత్రంలో చైర్‌పర్సన్ మనూజ

మదనపల్లె, మే 31 (ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీలో అధికారం చేపట్టి నాలుగున్నరేళ్లంది. వార్డుల్లో ఎక్కడి పనులు అక్కడే. అభివృద్ధి జాడే లేదు. చెప్పుకోవడానికి ఏమీ లేదు. వీధుల్లో తిరగాలంటేనే ప్రజలు అడిగే ప్రశ్నలకు, నిలదీతలకు తలవంచుకుని వెళ్లాల్సి వస్తోంది. కనీసం అత్యవసరమైన ఏరియాలో రూ.లక్ష ఖర్చు చేసి రోడ్డు నిర్మించడం పక్కన పెడితే, మురికినీరు వెళ్లడానికి కల్వర్టు కూడా నిర్మించలేకపోయాం అంటూ మెజారిటీ కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం చైర్‌పర్సన్ వి.మనూజ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఎప్పటిలాగే ఈసారీ అదే ఆవేదన వెలిబుచ్చారు. ఇలా మాట్లాడిన వారంతా పురపాలికలో కొలువుదీరిన వైసీపీ కౌన్సిలర్లే. ఈ సందర్భంగా కౌన్సిలర్ పెరవలి రాజేశ్ మాట్లాడుతూ తన వార్డులో నాలుగేళ్లలో రూ.5 లక్షల పనిచేసే అయిదు పనులు మాత్రమే చేపట్టామన్నారు. తన వార్డు పరిధిలో నాలుగు సచివాలయాలు వస్తాయని, ఎక్కడా సచివాలయంలో ఉద్యోగులు ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ పనుల మీద వెళ్లే ప్రజలకు సరైన సమాధానం కూడా రావడం లేదని వాపోయారు. 33వ వార్డు కౌన్సిలర్ మందపల్లె వెంకటరమణ మాట్లాడుతూ పట్టణంలోనే తన వార్డు పెద్దదని, అటు జనాభా పరంగా, ట్యాక్సుల చెల్లింపులోనూ ప్రథమస్థానంలో ఉందన్నారు. అయితే అక్కడి ప్రజలకు కనీస సౌకర్యాలైన రోడ్లు, కాలువలు నిర్మించకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. నాలుగేళ్లుగా అత్యవసరమైన చోట రోడ్డు నిర్మించలేక, ప్రజల నుంచి నిత్యం చీవాట్లు ఎదుర్కొంటున్నట్లు వాపోయారు. రాజకీయాల్లోకి వచ్చి తప్పు చేశానని, ఇలాంటి పరిస్థితి మరెవరికీ వద్దంటూ సమావేశం నుంచి వాకౌట్ చేసి వెళ్లిపోయారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ బి.ఎ.నూర్‌ఆజాం పరిస్థితీ ఇంతే. స్థానిక సైదాపేటలో డ్రైనేజీ నిర్మించాలని మూడేళ్లుగా చెబుతున్నా..పనులు జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై నిత్యం తనను నిలదీస్తున్న ప్రజలకు ఏం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. తానేమీ రోడ్లు అడగలేదని, అత్యవసరమైన చోట డ్రైనేజీ మాత్రమే అడుగుతున్నట్లు ఆయన సమావేశం దృష్టికి తెచ్చారు. అలాగే బాహుదానదిలో చెత్త, ఇతర వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకోవాలని మూడేళ్లుగా పోరాటం చేస్తున్నా ఫలితం లేదని వైస్‌చైర్మన్ వాపోయారు. మరో కౌన్సిలర్ ప్రసాద్‌బాబు మాట్లాడుతూ ఇప్పటికే నాలుగున్నరేళ్లు పూర్తయిందని, ఇక మిగిలిన ఆరు నెలల్లో ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టాలని సూచించారు.

మరో కౌన్సిలర్ బి.ఎ.ఖాజా మాట్లాడుతూ మున్సిపాలిటీలో అద్దె భవనాల్లో నడుస్తున్న వార్డు సచివాలయ భవనం యజమానులకు ఎనిమిది నెలలుగా అద్దెలు చెల్లించలేదని, ఇలా అయితే అద్దెపై ఆధారపడి జీవించే వారి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. వారపుసంత, దినసరి గేటు వసూళ్లపై రెండు నెలలుగా వివాదం నడుస్తుండగా, ఇన్ని రోజులు గేటు వసూళ్ల ఎవరు.. ఎంత చేశారని ప్రశ్నించారు. కాంట్రాక్టర్‌కు దీన్ని ఏ లెక్కన జమ చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. కౌన్సిలర్ ఎస్.ముబినా మాట్లాడుతూ గేటు వసూళ్ల వివాదంతో మున్సిపల్ ఆదాయానికి గండిపడుతోందన్నారు. రోజువారీ ఎవరు వసూలు చేస్తున్నారు.? ఎంత చేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు.

20వ వార్డు కౌన్సిలర్ పి.తులసి మాట్లాడుతూ అధికార పార్టీ నుంచి తాను ఒక్కరే టీడీపీ నుంచి గెలిచానని, ఆ వార్డులో అభివృద్ధి పనుల్లో వివక్షచూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన వార్డు మున్సిపాలిటీలో ఉందా? లేదా? అంటూ ప్రశ్నించారు. అజెండాలోకి వచ్చిన అంశాలను రెండు నెలలుగా కక్ష గట్టి ఆమోదం తెలపకుండా అడ్డుకుంటున్నారని తులసి వాపోయారు. అలాగే కౌన్సిలర్లు వశీం అక్రమ్, రామిశెట్టి శివయ్యలు తమ వార్డులో నెలకొన్న సమస్యలు, జరగని అభివృద్ధి పనులపై ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీల మాట్లాడుతూ అభివృద్ధి పనులపై కొందరు కౌన్సిలర్లు అడిగినట్లు ఆశించిన స్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టలేకపోయామన్నారు. సీఎఫ్ఎంఎస్‌తో బిల్లులు కాక పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో సమస్య వచ్చిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం గ్రీన్‌చానెల్ ఏర్పాటు చేసిందని, త్వరలో పెండింగ్ బిల్లులు చెల్లింపులు జరుగుతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. నలుగురు కౌన్సిలర్లు ప్రస్తావించినట్లు అత్యవసరమైన పనులను త్వరలోనే పూర్తిచేయనున్నట్లు కమిషనర్ ప్రకటించారు. సమావేశం ప్రారంభంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వి.మనూజ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, శానిటేషన్ మరింత మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అజెండాలోని అయిదు అంశాలు మినహా మిగిలిన వాటిని కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది.

పులిచెర్లకు తరలిన ఒంటరి ఏనుగు

- ఊపిరి పీల్చుకున్న పీలేరు ప్రజలు



రొంపిచెర్ల మండలం గాడిదేటివారిపల్లె వద్ద పీలేరు ఫారెస్టు సిబ్బంది

పీలేరు, మే 31 (ఆంధ్రజ్యోతి): పీలేరు మండల ప్రజలను గజగజలాడించిన ఒంటరి ఏనుగు పులిచెర్ల మండలంలోకి ప్రవేశించినట్లు పీలేరు ఫారెస్టు అధికారులు తెలిపారు. శేషాచల అడవుల నుంచి వేరుపడిన ఒంటరి ఏనుగు గురువారం రాత్రి పీలేరు మండలం జాండ్ల, గూడరేవుపల్లె, బోడుమల్లువారిపల్లె, ఎర్రగుంటపల్లె పంచాయతీల్లో సంచరించిన విషయం పాఠకులకు తెలిసిందే.

ఒంటరిగా ఉండడంతో అది ఎప్పుడు, ఎక్కడ, ఎటువంటి విధ్వంసం సృష్టిస్తుందోనని పీలేరు మండల ప్రజలు, పోలీసులు, ఫారెస్టు సిబ్బంది భయపడ్డారు. అయితే వారు భయపడినట్లు ఏమీ జరగకపోవడంతో వారందరూ ఊపిరి పీల్చుకున్నారు. సాధారణంగా గుంపు నుంచిగానీ, సహచరి నుంచి విడిపోయిన ఏనుగులు చాలా ప్రమాదకరంగా ఉంటాయని, ఏ క్షణంలో ఎలా ప్రవర్తిస్తాయో ఊహించడం కష్టమని, అటువంటిది అది అత్యంత ప్రశాంతంగా తన గమనాన్ని సాగించడం కొత్తగా ఉందని వారు తెలిపారు. శుక్రవారం ఉదయం నుంచి పీలేరు మండలం గూడరేవుపల్లె పంచాయతీ పరిధిలోని తిరుపతి-మదనపల్లె రహదారి సమీప తోటల్లో తలదాచుకున్న ఏనుగు, శుక్రవారం రాత్రి రొంపిచెర్ల మండలం బండకిందపల్లె పంచాయతీ కమ్మోళ్లపల్లె వద్ద ఉన్న తోటల్లో కనిపించినట్లు గ్రామస్తులు సమాచారం ఇవ్వడంతో రొంపిచెర్ల, పీలేరు బీట్‌ల ఫారెస్టు సిబ్బంది అక్కడి నుంచి దాని పాదముద్రలను పరిశీలించారు. రొంపిచెర్ల మండలం పెద్దగొట్టిగల్లు పంచాయతీ రామిరెడ్డిగారిపల్లె, గాడిదేటివారిపల్లె గ్రామ సమీపంలో పులిచెర్ల మండలంలోకి ప్రవేశించినట్లు నిర్ధారించారు. గాడిదేటివారిపల్లెకు చెందిన రైతు ఓబులేశు మామిడి తోటలో దాని పాదముద్రలు ఉండడంతో అది పులిచెర్ల మండలంలోకి వెళ్లిందని నిర్ధారించుకుని ఆ బీట్ సిబ్బందికి, ఆ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే ధ్యేయం

- కలెక్టర్ చామకూరి శ్రీధర్

రాయచోటి(కలెక్టరేట్), మే 31 (ఆంధ్రజ్యోతి): బాలల, కౌమార కార్మిక వ్యవస్థ నిర్మూలనే ధ్యేయంగా జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ చర్యలు చేపట్టాలని, జూన్ 1 నుంచి 30వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా టాస్క్‌ఫోర్స్ కమిటీ ఆధ్వర్యంలో బాలల సంరక్షణ, పునరావాస ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ చామకూరి శ్రీధర్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో దేశవ్యాప్తంగా జూన్ 1 నుంచి 30వ వరకు చేపట్టనున్న బాలల, కౌమార దశ పిల్లల సంరక్షణ, పునరావాస ప్రచార కార్యక్రమంపై కార్మికశాఖ, పోలీసు, విద్య, వైద్య తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కార్మికశాఖ అధికారి రంగరాజు జూన్ 1 నుండి 30 వరకు జిల్లాలో జరగబోయే బాలల సంరక్షణ, పునరావాస ప్రచార కార్యక్రమాల గురించి పలు విషయాలను కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బాలల సంరక్షణ, వారి పునరావాసమే ధ్యేయంగా జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ పనిచేయాలని సూచించారు. బాలల సంక్షేమ కమిటీ సభ్యులు ఈ ప్రచార కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ కమిటీతో సమన్వయం చేసుకుని తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. పోలీసు శాఖ వారు టాస్క్‌ఫోర్స్ కమిటీకి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించి బాల కార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు కృషి చేయాలన్నారు. చైల్డ్‌లైన్ వారు ఎన్జీవోల సహకారంతో బాల కార్మిక వ్యవస్థ జిల్లాలో ఎక్కడెక్కడ ఉందో తెలియజేసి తగిన చర్యలు చేపట్టాలన్నారు. సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు ఆఫీసర్ జిల్లా వివిధ పాఠశాలల్లో డ్రాపౌట్ అయిన విద్యార్థుల వివరాలు తెలియజేసి టాస్క్‌ఫోర్స్ కమిటీ పునరావాస కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ కార్మికశాఖ ఆధ్వర్యంలో బాల, కౌమార కార్మిక వ్యవస్థ (నిషేధం, నియంత్రణ) చట్టం 1986, సవరణ చట్టం-2016పై రూపొందించిన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా కార్మికశాఖ అధికారి రంగరాజు, పోలీసు శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎన్జీవోల ప్రతినిధులు పాల్గొన్నారు.

లారీని ఢీకొన్న వ్యాన్ : ఒకరి మృతి



మృతి చెందిన బషీర్

రైల్వేకోడూరు, మే 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శాంతినగర్ బ్రిడ్జి వద్ద శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో లారీని వ్యాన్ ఢీకొనడంతో వ్యాన్ డ్రైవర్ మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.... మండలంలోని మైసూరివారిపల్లె పంచాయతీలో శాంతినగర్ బ్రిడ్జి వద్ద తిరుపతి నుంచి కడప వైపు వెళుతున్న లారీని కర్నూలు జిల్లా ఎమ్మిగనూరుకు చెందిన మ్యాక్సీ వ్యాన్ ఢీకొంది. ప్రమాదంలో మ్యాక్సీ డ్రైవర్ బషీర్ (50) అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వేకోడూరు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



బోల్తా పడ్డ మినీ వ్యాన్



గాయపడ్డ వారిని 108లో తరలిస్తున్న దృశ్యం

- ముగ్గురికి గాయాలు

సిద్దవటం, మే 31 (ఆంధ్రజ్యోతి): సిద్దవటం శివారులో శనివారం సిమెంటు పోల్స్, గ్రిల్స్ రవాణా చేస్తున్న మినీ లారీ అదుపు తప్పి బోల్తాపడడంతో నలుగురికి గాయాలయ్యాయి. వారిలో ఒకరు మృతి చెందారు. పోలీసుల కథనం మేరకు... కడప రామాంజనేయపురం నుంచి బద్వేలుకు శనివారం సిమెంట్ పోల్స్, గ్రిల్స్ రవాణా చేస్తున్న మినీ లారీ అదుపు తప్పి బోల్తా పడడంతో ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కూలీలు అబ్దుల్‌బర్, ఆర్‌బాచ్, అప్సర్ కడప నగరానికి చెందిన జింకా చంద్ర గాయాలపాలయ్యారు. వారిని మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్‌లో కడప రిమ్స్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో చంద్ర (45) మృతి చెందాడు. చంద్ర బద్వేల్ గ్రామంలో తన సొంత స్థలం చుట్టూ సిమెంట్ పోల్స్ పాతడానికి వాహనంలో తీసుకెళుతుండగా ఈ దుర్ఘటన జరిగింది. ఎస్‌ఐ మహమ్మద్ రఫీని వివరణ కోరగా కేసు నమోదు చేసి విచారిస్తున్నామన్నారు.

చెత్తకుప్పలో మందులు



2026 సంవత్సరం వరకు సమయం ఉన్న మందులు

- 2026 వరకు ఎక్స్‌పైరీ డేట్ ఉన్నా...



చెత్తకుప్పలోఉన్న ప్రభుత్వ వైద్యశాల మందులు

నందలూరు, మే 31 (ఆంధ్రజ్యోతి) : నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానం సమీపంలోని చెత్తకుప్పలో ప్రభుత్వ వైద్యశాలకు సంబంధించిన మాత్రలు శనివారం దర్శనం ఇచ్చాయి. ఇందులో కాలం చెల్లిన మాత్రలతో పాటు 2026 సంవత్సరం వరకు సమయం ఉన్న మాత్రలు కూడా ఉన్నాయి. ఇలా రోగులకు అందాల్సిన మాత్రలు చెత్తకుప్పల పాలు కావడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి విచారణ జరిపి మాత్రలు పడేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

ఈ సంఘటనపై ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శరత్‌కమల్‌ను వివరణ కోరగా ఆ మాత్రలు మా పీహెచ్‌సీకి సంబంధించినవి కావని తెలిపారు. అదేవిధంగా నందలూరు, నాగిరెడ్డిపల్లెకు సంబంధించిన సిబ్బందిని పూర్తిగా విచారించగా ఆ మందులు తమవి కావని స్పష్టంగా తెలియజేశారని అన్నారు. మరి ఆ మాత్రలు ఎక్కడి నుంచి అక్కడికి వచ్చాయో దేవుడికే తెలియాలి.

పోలీసుల అదుపులో బిహారీలు

బంగారు మెరుగుపెడతామని అపహరణ



బిహారీలను కట్టేసిన స్థానికులు

సుండుపల్లె, మే 31 (ఆంధ్రజ్యోతి): సుండుపల్లె పోలీసులు బిహార్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులను శనివారం అరెస్టు చేసినట్లు తెలిపారు. శనివారం మండలంలోని పెద్దినేనికాలువ గ్రామ పంచాయతీ మాన్యంవారిపల్లెకు చెందిన నరసింహారెడ్డి ఇంట్లోకి వెళ్లి బంగారం మెరుగు పెడతాం అని కోరగా వాళ్లు నిరాకరించారు. పక్క ఇంట్లో నాగిరెడ్డి ఇంట్లో తాళాలు పగలగొట్ట దొంగతనం చేస్తుండగా శబ్దం రావడంతో వారిని పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించినట్లు స్థానికులు తెలిపారు. అలాగే కుర్వపల్లిలోని కామిని వెంకట్రమణ కొడుకురమేశ్ ఇంట్లో బొట్టు చైను మెరుగుపెడతాం అని తీసుకుని ఒక ద్రావణంలో అద్ది బంగారాన్ని ఆ ద్రావణంలో కరిగించుకొని నకిలీ బంగారం ఇచ్చినట్లు బాధితులు తెలిపారు. కాగా వీళ్లు శుక్రవారం కూడా సానిపాయిలో మూడు ఇళ్లలో దొంగతనం చేసి బంగారు, నగదు కాజేసినట్లు సమాచారం. అజ్ఞాత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని స్థానికులు, గ్రామస్తులు సోషల్ మీడియాలో ఈ విషయాన్ని ప్రచారం చేశారు. ఈ విషయంపై పోలీసులను వివరణ కోరగా విచారిస్తున్నట్లు తెలిపారు.

సహజ సంపద మాఫియామయం

- జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రజా ఉద్యమాలు
- సీపీఐ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో వక్తల పిలుపు



సదస్సులో మాట్లాడుతున్న నీటి పారుదలశాఖ నిపుణుడు లక్ష్మినారాయణ

రాయచోటిటౌన్, మే 31 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో సహజ సంపద అయిన ఎర్రచందనం, మంగంపేట ముగ్గురాయి మాఫియామయమైందని, జిల్లాలో తాగు, సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి, జిల్లా సమగ్రాభివృద్ధికి ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని నీటి పారుదలశాఖ నిపుణుడు లక్ష్మినారాయణ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ప్రీతం కల్యాణ మండపంలో సీపీఐ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా సమగ్ర అభివృద్ధిపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మినారాయణ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఏర్పడి మూడు సంవత్సరాలైనా నేటికీ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న హంద్రీ-నీవా, గాలేరు- నగిరి ప్రాజెక్టులు పూర్తి కావడానికి నిధులు కేటాయించడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని ఆరోపించారు. తెగిపోయిన అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణం చేయడానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. హంద్రీ-నీవా పూర్తయితే జిల్లాలో లక్షా 50 వేల ఎకరాలు సాగవుతాయని, ప్రాజెక్టు పూర్తి చేయడంలో పాలకుల నిర్లక్ష్యాన్ని జిల్లా ప్రజలు ఎండగట్టాలని కోరారు. పీసీసీ అధికార ప్రతినిధి తులసిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఆరు నియోజకవర్గాల్లో కోల్డ్ స్టోరేజ్‌లు ఏర్పాటు చేయాలని, రవాణా వ్యవస్థ మెరుగుపరచాలని కోరారు. టమోటా ఆధారిత పరిశ్రమలు, మామిడి ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ మంగంపేట మైన్స్‌ను కొల్లగొట్టడానికి అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. కడప-బెంగళూరు రైల్వేలైన్ ఏర్పాటు చేయడంలో గతంలో వైసీపీ ప్రభుత్వం, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం జూన్ 23న జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్త విశ్వేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి పీఎల్ నరసింహులు, సహాయ కార్యదర్శి మహేశ్, సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టన్ను రూ.10 వేలకు తక్కువ కాకుండా చూస్తాం

- మామిడి రైతులతో కుడా చైర్మన్ ముక్కా ఎమ్మెల్యే శ్రీధర్
- రైతుల ఎదుటే కలెక్టర్‌తో చర్చించిన నాయకులు



మామిడి మండీలో రైతులతో కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి, ఎమ్మెల్యే శ్రీధర్, తదితరులు

రైల్వేకోడూరు, మే 31 (ఆంధ్రజ్యోతి): జ్యూస్ పరిశ్రమలకు టన్ను మామిడి కాయలను రూ.10 వేలకు తక్కువ కాకుండా చేస్తామని కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి, ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్‌లు తెలిపారు. శనివారం రైల్వేకోడూరు మామిడి యార్డులో రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మామిడి రైతులు నష్టపోకుండా జ్యూస్ పరిశ్రమలతో చర్చించి జ్యూస్‌కు పంపించే కాయలకు ధరలు పెంచే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చిత్తూరు జ్యూస్ పరిశ్రమల యజమానులను పిలిపించి రైతులతో మాట్లాడిస్తామన్నారు. మార్కెట్ యార్డు కమిటీ అధ్యక్షుడు తిమ్మిశెట్టిపల్లె మణి, సభ్యులు ఎన్ఎస్ఆర్, జీజేఆర్, మున్వర్, వీరా మాట్లాడుతూ మార్కెట్ యార్డు లో రోడ్లు సక్రమంగా లేవని, వర్షం పడితే ఇబ్బందిగా ఉందని, మరుగుదొడ్లు నిర్మించాలని కోరారు. ప్రస్తుతం మామిడి రైతులు, వ్యాపారుల పరిస్థితి బాగోలేదని వాపోయారు. దీంతో కుడా చైర్మన్, ఎమ్మెల్యే మాట్లాడుతూ మామిడి కాయల ధరల విషయంగా తాము చర్చించి న్యాయం చేస్తామని, రోడ్లు తదితర వాటి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం మండీలను పరిశీలించారు. రైతుల ఎదుట కలెక్టర్ చామకూరి శ్రీధర్‌తో ఫోన్‌లో మామిడి పరిస్థితిపై వివరించారు. స్పందించిన కలెక్టర్ జ్యూస్ పరిశ్రమల యజమానులతో చర్చిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, కూటమి నాయకులు బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, కట్టా బాలాజీ, గిరి, ఉడుం శివారెడ్డి, పగడాల చంద్రశేఖర్, పగడాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రైలుకింద పడి ఏఎస్‌ఐ ఆత్మహత్య

కడప క్రైం/సిద్దవటం, మే 31 (ఆంధ్రజ్యోతి): కడప-కనుమలోపల్లె రైల్వేస్టేషన్ల మధ్య ఓ ఏఎస్‌ఐ గూడ్సు రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడినట్లు కడప రైల్వేపోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు.. అన్నమయ్య జిల్లా చక్రాయపేటలోని కల్లూరుపల్లె తాండాకు చెందిన ముక్కి పురుషోత్తంనాయక్ (53) కడప పీసీఆర్‌లో ఏఎస్‌ఐగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ప్రస్తుతం ఆయన కడప ఆర్టీసీ కాలనీలోని వాసుదేవరెడ్డినగర్‌లో నివాసం ఉంటున్నాడు. తెల్లవారుజామున ఇంటి నుండి బయటికి వచ్చాడని, అక్కడ నుండి కనుమలోపల్లె వెళ్లి ఉదయం రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. రైల్వే డిప్యూటీ స్టేషను మాస్టరు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. మృతుడికి భార్య, కుమారుడు, ఇరువురు కుమార్తెలు ఉన్నారు. ఈయన కుమారుడు కడప ఎక్సైజ్ శాఖలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే ఏఎస్‌ఐ పురుషోత్తంనాయక్ ఆత్మహత్యకు అతని అనారోగ్య సమస్యలా, లేక విధుల్లో వత్తిడి కారణమా, మరే ఇతర కారణమా అన్న విషయం పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది. ఏఎస్‌ఐ మృతిపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేయనున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి...


సంఘటనాస్థలి వద్ద మృతదేహం

వల్లూరు, మే 31(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని గంగాయపల్లె రైల్వేస్టేషన్‌లో శనివారం ఉదయం 10గంటలకు హుబ్లీ రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు స్థానికులు, పోలీసులు తెలిపారు. వారు తెలిపిన సమాచారం మేరకు.. శనివారం ఉదయం తిరుపతి నుంచి హుబ్లీ రైలులో ప్రయాణం చేసి గంగాయపల్లె రైల్వేస్టేషను వద్ద దిగాడని, రైలు కదిలిన వెంటనే ఆ రైలు కిందనే పడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడి వయసు సుమారు 45 నుంచి 50సంవతసరాల వరకు ఉంటుందని, కుడి ఛాతీపైన నల్లటి పుట్టు మచ్చ, ఎడమ చెంపపై నల్లటి పుట్టుమచ్చ ఉన్నాయన్నారు. నిలువు గీతల షర్టు, కాకి రంగు నైట్‌ప్యాంటు ధరించాడన్నారు. మృతుడి వివరాలు తెలిసిన వెంటనే కడప రైల్వేపోలీసు 9440900811 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

ఐదుగురు గంజాయి విక్రేతల అరెస్టు

- మూడు కిలోల గంజాయి, బైకు స్వాధీనం
- కడప ఎక్సైజ్ సీఐ

కడప క్రైం, మే 31 (ఆంధ్రజ్యోతి): కడప నగరం రవీంద్ర నగర్‌లోని బ్రిడ్జి వద్ద గంజాయి విక్రయిస్తున్న ఐదుగురిని అరెస్టు చేసినట్లు కడప ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ క్రిష్ణకుమార్ తెలిపారు. కడప నగరం చిన్నచౌకులోని ఎక్సైజ్ పోలీసుస్టేషన్‌లో శనివారం ఆయన ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంటు సీఐ నీలకంఠేశ్వర్‌రెడ్డితో కలిసి కేసు వివరాలు వెల్లడించారు. రవీంద్రనగర్‌కు చెందిన పటాన్ బిలాల్ అహ్మద్‌ఖాన్ కూలీ పనులు చేసుకుంటూండేవాడని, పనులతో పాటు ఒడిస్సా రాష్ట్రం నుండి గంజాయి రవాణా చేస్తూ మరో నలుగురి ద్వారా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు తెలిపారు. ఇతను ఒడిస్సా రాష్ట్రంలోని గులుకూరులో 15 కేజీల గంజాయి రవాణా చేస్తూ అక్కడ పోలీసులకు పట్టుబడడంతో అక్కడ 2022లో కేసు నమోదైనట్లు తెలిపారు. అలాగే ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి తెచ్చి వాటిని వంద గ్రాముల ప్యాకెట్లుగా తయారు చేసి కడప టీ షాపుల్లో పని చేస్తున్న మాస్టర్ మహబూబ్‌బాషా, సయ్యద్ షేక్ అర్షద్, అలాగే ఏసీ మెకానిక్‌గా పని చేస్తున్న సయ్యద్‌మహ్మద్ ఉమర్, అలాగే వస్త్రదుకాణంలో పని చేస్తున్న షేక్ మహ్మద్‌రఫీ కలిసి వంద గ్రాములు గంజాయిని రూ.600కు అమ్మి సొమ్ము చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి విక్రయిస్తూ పట్టుబడిన వారికి నేరచరిత్ర ఉందని, వీరిలో మహ్మద్‌రఫీ 10.5 కేజీల గంజాయి విక్రయిస్తున్న సమయంలో కడప టూటౌన్ పోలీసులు గత ఏడాది అరెస్టు చేశారన్నారు. అరెస్టయిన వీరి నుంచి 3 కేజీల గంజాయి, ఒక ద్విచక్ర వాహనం సీజ్ చేసినట్లు తెలిపారు. నిందితులను రిమాండుకు తరలించామన్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్‌ఐలు మహేంద్ర, నరసింహారావు. సతీష్, సిబ్బందిని సీఐ అభినందించారు.

కరెంటు స్తంభం పైనుంచి జారి పడి లైన్‌మన్‌కు గాయాలు

పెద్దతిప్పసముద్రం, మే 31(ఆంధ్రజ్యోతి): పీటీఎం మండలం కందుకూరు సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ (జేఎల్‌ఎం, జూనియర్ లైన్‌మెన్)గా పని చేస్తున్న బాలకృష్ణ కరెంటు స్తంభంపై నుంచి జారి పడి తీవ్రంగా గాయపడ్డాడు. గాలివాన బీభత్సానికి శుక్రవారం రాత్రి మండలంలోని పలు చోట్ల కరెంటు స్తంభాలు నేలకొరిగి విద్యుత్ తీగలు తెగిపోయి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడంలో భాగంగా శనివారం తెల్లవారుజామున జేఎల్‌ఎం బాలకృష్ణ తోటి సిబ్బందితో కలసి నడింపల్లె వద్ద కరెంటు స్తంభం ఎక్కాడు. కాలు జారడంతో స్తంభం పైనుంచి పడిపోయి గాయపడ్డాడు. తోటి సిబ్బంది హుటాహుటిన అతడిని మదనపల్లెలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించినట్లు ట్రాన్స్‌కో ఏఈ గిరిధర్ తెలిపారు.

ఆగిన లారీని ఢీకొన్న కారు : ఒకరి మృతి


క్రేన్‌తో కారును తొలగిస్తున్న దృశ్యం

ఖాజీపేట, మే 31 (ఆంధ్రజ్యోతి): కడప-కర్నూలు జాతీయ రహదారిలోని నందిపాడు సమీపంలో ఆగిన లారీని ఢీకొన్న కారు సంఘటనలో బి.లక్ష్మీప్రసన్న (45) మృతిచెందింది. స్థానికుల కథనం మేరకు హైదరాబాదు నుండి అరుణాచలం వెళ్లేందుకు వెళుతుండగా నందిపాడు సమీపంలోకి రాగానే లారీని ఢీకొనడంతో లక్ష్మీప్రసన్నకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతిచెందింది. మరో ముగ్గురికి గాయాలు అయ్యాయి. మృతదేహాన్ని శవపరీక్షల నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించినట్లు వారి కుటుంబీకులు తెలిపారు.

పంట పండింది

- రబీ దిగుబడులు ఆశాజనకం
- గిట్టుబాటు ధరలేక వేరుశనగ రైతుల్లో ఆందోళన

మండలంలో రబీ సీజన్‌లో సాగు చేసిన వేరుశనగ పంట దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయి. కానీ గిట్టుబాటు ధర లేకే రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పెట్టిన పెట్టుబడి కూడా రాదని వాపోతున్నారు. ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని కోరుతున్నారు.


ఆరబెట్టేందుకు రోడ్డు మీద కుప్పగా పోసిన చెనక్కాయలు

దువ్వూరు, మే 31 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలో అటు ఖరీఫ్‌తో పాటు రబీలో కూడా వేరుశనగ పంట వేసేందుకు రైతులు మక్కువ చూపుతారు. రబీలో మండల వ్యాప్తంగా ఈ-క్రాప్ చేసిన మేరకు 426 ఎకరాల్లో సాగైనట్లు మండల వ్యవసాయ శాఖ తెలుపుతోంది. కానీ పొలాల మీదకు వెళ్లి లెక్కలు వేస్తే సరాసరి 700ఎకరాల మేర సాగైనట్లు తెలుస్తోంది. దువ్వూరుతో పాటు మైదుకూరు, ఖాజీపేట, చాపాడు, రాజుపాళెం మండలాల్లో కూడా వేరుశనగ సాగు చేశారు. ఎకరాలో పంట సాగుకు రూ.50 వేల దాకా పెట్టుబడుల కింద వెచ్చించారు. చేతికందిన పంటను ఉడుపుకునేసరికి 50 వేలు ఖర్చు దాటుతోందని రైతులు అంటున్నారు. పంట ఆశాజనకంగా కనపడుతుండడంతో దిగుబడులు పుష్కలంగా అందాయి. ఎకరాకు 40 నుంచి 50 మూటల కాయలు అందుతున్నాయి.

నిరాశ పరుస్తున్న ధరలు

దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయే కానీ ధరలు రైతులను నిరాశ పరుస్తున్నాయి. మూట (44 కేజీలు) రూ.2 వేల నుంచి రూ.2,300 ధర పలుకుతున్నాయి. కిందటి ఏడాది ఇదే బస్తా ధర రూ.3 వేలు ధర పలికింది. ఎకరాలో పండిన పంటలో రూ.25 వేలు దాకా అదనంగా రావాల్సిన ఆదాయాన్ని రైతులు కోల్పోతున్నారు.

వేరుశనగ పట్ల తగ్గుతున్న ఆసక్తి

వేరుశనగ సాగు పట్ల రైతుల్లో ఆసక్తి సన్నగిల్లుతోంది. గడిచిన నాలుగేళ్లలో సాగైన విస్తీర్ణాన్ని పరిశీలిస్తే ఈ విషయం తేటతెల్లం అవుతుంది. 2021-22 సంవత్సరంలో మండల వ్యాప్తంగా 1657 ఎకరాల్లో ఈ పంట సాగు చేశారు. 2022-23లో 1688 ఎకరాలు, 2023-24లో 492 ఎకరాల్లో, 2024-25లో 426 ఎకరాల్లో సాగు చేయడం జరిగింది. వేరుశనగకు బదులు మినుము సాగుకు రైతులు మొగ్గుచూపుతున్నారు.

ఖర్చులు పెరిగాయి..



నాలుగు ఎకరాల్లో వేరుశనగ సాగు చేశాను. ఎకరాకు రూ.55వేల నుంచి రూ.60 వేల దాకా పెట్టుబడులయ్యాయి. అదే మినుము, జొన్న లాంటి పంటలకు పెట్టుబడులు తక్కువ. చెనక్కాయలు బాగా పండితే కొద్దో గొప్పో లాభాలు వస్తున్నాయి. దీంతో తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వచ్చే పంటల సాగుకు మొగ్గుచూపుతున్నాం.

- కొండారెడ్డి, వేరుశనగ రైతు, గుడిపాడు

ఎస్.ఉప్పలపాడును అత్యున్నత గ్రామంగా తీర్చిదిద్దాలని ఆకాంక్ష

- వందశాతం అక్షరాస్యత సాధించాలి : కలెక్టర్


ఎస్.ఉప్పలపాడు గ్రామ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్

జమ్మలమడుగు, మే 31 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశంలో కాకుండా దేశంలో సాలెవారి ఉప్పలపాడును అత్యున్నత గ్రామంగా తీర్చిదిద్దాలని తన ఆకాంక్షగా అని కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ అన్నారు. శనివారం సాయంత్రం ఆర్డీవో సాయిశ్రీ, అన్ని శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ ఎస్.ఉప్పలపాడు గ్రామాన్ని సందర్శించారు. ముందుగా ఆదర్శ గ్రామమైన ఎస్.ఉప్పలపాడులో మాయలూరి పార్వతి, రామక్రిష్టారెడ్డి విద్యానికేతన్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీ ప్రజలు వివిధ సమస్యలపై విన్నవించారు. వృద్ధాప్య పింఛన్లు అందుకున్నారా అని పింఛనుదారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో రెండు జాబ్‌కార్డులకు సంబంధించి సమస్య ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం గ్రామంలోని గవిని వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ప్రతి ఇంటిలో అభివృద్ధి ముఖ్యమన్నారు. ప్రతి ఇంటిలో చదువుకోవాలని, ఇండ్లు నిర్మించుకుని ఫ్రిజ్, ఏసీ, ఇంటర్నెట్ ఉన్నప్పుడే అభివృద్ధి జరిగిందని అనుకుంటారన్నారు. కలిసి కట్టుగా గ్రామంలో ఈస్థాయికి గ్రామాన్ని తీసుకెళ్లడం సంతోషకరమన్నారు. రాష్ట్ర చీఫ్ సెక్రటరీ విజయానంద్ ఆదేశాల మేరకు ఎస్.ఉప్పలపాడు గ్రామంలో సందర్శించామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో పీ4 విధానం అమలులో ఉందన్నారు. ఎస్.ఉప్పలపాడు గ్రామాన్ని రాష్ట్ర చీఫ్ సెక్రటరీ విజయానంద్, గ్రామస్థులైన రామమనోహర్‌రెడ్డి స్వగ్రామాన్ని మరచిపోకుండా దత్తత తీసుకోవడం అభినందనీయమన్నారు. ఆస్తి ఉన్నవారు ప్రతి పేదవారికి సహకారం అందించాలని, అప్పుడే గ్రామం ఇంకా అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం తుంగభద్ర హెచ్‌ఎల్‌సీ మాజీ ఛైర్మన్ ఉప్పలపాడు శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర చీఫ్ సెక్రటరి విజయానంద్, రామమనోహర్‌రెడ్డి గ్రామాన్ని 2015లో దత్తత తీసుకున్నారన్నారు. 2019లో ఎస్.ఉప్పలపాడు గ్రామాన్ని ఆదర్శగ్రామంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరిగిందన్నారు. అనంతరం ఆర్డీవో సాయిశ్రీ మాట్లాడుతూ గ్రామంలో ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి జి.రాజ్యలక్ష్మి, పంచాయతీరాజ్ అధికారులు శ్యాంసుందర్‌రాజు, డీఈ భాస్కర్‌రెడ్డి, ఎంపీడీవో సైదున్నీసా, విద్యుత్ అధికారి రాజగోపాల్, తహసీల్దారు శ్రీనివాసరెడ్డి, టీడీపీ నాయకులు వీపీ ఓబుళరెడ్డి, ఎంబీ ప్రసాద్‌రెడ్డి, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి

సీకేదిన్నె, మే 31 (ఆంధ్రజ్యోతి): రైతులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని నూనెగింజల పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ మంగేష్‌దుబే తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం ఊటుకూరు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం చింతకొమ్మదిన్నె మండలంలోని నాగిరెడ్డిపల్లె రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు శాస్త్రవేత్తలతో నేరుగా మాట్లాడటం ద్వారా వారికి నూతన సాంకేతిక పరిజ్ఞానం లభించడంతోపాటు ప్రభుత్వ పథకాలపై అవగాహన పెరుగుతుందన్నారు. రైతులకు సమాచారం అందించేందుకు దేశవ్యాప్తంగా 700 జిల్లాల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానం పథకాలపై అవగాహన అందించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు సకాలంలో కురుస్తున్నాయని, వర్షపునీటిని జాగ్రత్తపరచుకునేలాగా రైతులు లోతు దుక్కులు, నీటి కుంటలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆత్మా పీడీ విజయలక్ష్మి మాట్లాడుతూ రైతులు తక్కువ పెట్టుబడితో నేల సమతుల్యతను కాపాడే విధంగా ప్రకృతి వ్యవసాయంవైపు మొగ్గుచూపాలన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు సాయిమహేశ్వరి, సురేష్‌కుమార్‌రెడ్డి, ఉద్యానశాస్త్రవేత్త జ్యోతిర్మయి, ఏవో ఈశ్వర్‌రెడ్డి, శైలజ, చంద్రారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

'చలో సిద్దేశ్వరం' తరలిన మహిళా రైతులు

రాజుపాలెం, మే 31 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని వెల్లాల దేవస్థానం నుంచి చలో సిద్ధేశ్వరం' కార్యక్రమానికి మహిళా రైతులు భారీగా తరలివెళ్లారు. శనివారం ఉదయం సంగమేశ్వరం వెళ్లేందుకు రాజుపాళెం మండలం నుంచి సుమారు 120 మంది భారతీయ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు సహదేవరెడ్డి, జిల్లా అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బస్సుల్లో బయల్దేరారు. సిద్ధేశ్వరం అలుగు శంకుస్థాపన వార్షికోత్సవం సందర్భంగా ప్రజా బహిరంగసభకు తరలివెళ్లారు.


చలో సిద్ధేశ్వరంకు బయలుదేరిన మహిళా రైతులు

కొట్టి, బెదిరించిన ఘనటలో ముగ్గురిపై కేసు నమోదు

పులివెందుల, మే 31 (ఆంధ్రజ్యోతి): బెదిరించిన ఘటనలో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ విష్ణు తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాలు... పులివెందులలో మే 29వ తేదీ రాత్రి 7.30గంటల ప్రాంతంలో పంచాయతీ రాజ్ శాఖలో జూనియర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న గంగనపల్లె రెడ్డిరాజు ఇంటికి వెళ్తున్నారు. స్థానిక టీడీపీ కార్యాలయం సమీపంలోకి రాగానే మనోజ్‌కుమార్‌రెడ్డి, దేశాయ్‌రెడ్డి, సాతుపాటి శ్రీనులు అడ్డగించి కొట్టి బెదిరించినట్లు రెడ్డిరాజు తెలిపారన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ప్రొద్దుటూరు అభివృద్ధిపై మంత్రితో చర్చ



ప్రొద్దుటూరు, మే 31(ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధిపై రాష్ట్ర రవాణా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డితో ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి చర్చించారు. శనివారం కామనూరులోని ఎమ్మెల్యే స్వగృహానికి వెళ్లి టీడీపీ కార్యకర్తలతో మాటామంతి జరిపారు. అనంతరం ప్రొద్దుటూరు పట్టణంనెహ్రూ రోడ్డులోని టీడీపీ పార్టీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్‌కు మాజీ జడ్పీటీసీ సభ్యుడు తోట మహేశ్వర రెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. మంత్రిని కలిసిన వారిలో మాజీ ఎంపీపీ రాఘవరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, తదితరులు వున్నారు.

మహాభారత యజ్ఞానికి భారీ జనం


తపస్సు మాను ఎక్కుతున్న అర్జునుడు

చిన్నమండెం, మే 31(ఆంధ్రజ్యోతి): మహభారత యజ్ఞంలో అర్జునుడు తపస్సు మాను ఎక్కే కార్యక్రమానికి పెద్ద ఎత్తున జనాలు తరలివచ్చారు. మల్లూరులో 12వ పంచమ వేద మహాభారత యజ్ఞంలో అర్జునుడు ఆవుల మల్లింపు, తపస్సుమాను ఎక్కే సమయంలో ప్రజల మీద చల్లే ఫలహారాల కోసం భక్తులు ఎగబడ్డారు. ఈ కార్యక్రమాన్ని చూసేందుకు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

14 ఏళ్ళ నాటి కడప లిక్కర్ సిండికేట్ కేసు..
ఏడుగురు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లకు విముక్తి

కలికిరి, మే 31 (ఆంధ్రజ్యోతి): దాదాపు 14 ఏళ్ళ క్రితం కడప జిల్లాను కుదిపేసిన లిక్కర్ సిండికేట్ కేసులో విచారణను ఎదుర్కొంటున్న జిల్లాలో పనిచేసిన ఏడుగురు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లకు ఎట్టకేలకు విముక్తి లభించింది. ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ అధికారంలో వున్న కాలంలో 2010-11 మధ్య కడప జిల్లాలో వెలుగు చూసిన లిక్కర్ సిండికేట్ కేసును ఏసీబీ విచారించింది. ఇందులో ఏడుగురు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ల పాత్ర వున్నట్లు ఏసీబీ 2012 నవంబరు 12న ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. వీరంతా కుట్రపూరితంగా లిక్కర్ సిండికేట్‌ను నడిపించడానికి క్రిమినల్ చర్యలకు పాల్పడ్డట్లు ఆరోపించారు. ఈ నివేదికను అనుసరించి క్రిమినల్ దుష్ప్రవర్తనతో వ్యవహరించిన ఏడుగురిపై విచారణ కోసం కేసును టీడీపీ (ట్రిబ్యునల్ ఫర్ డిసిప్లినరీ ప్రొసీడింగ్స్)ని ప్రభుత్వం ఏర్పాటు చేసి విచారణకు ఆదేశించింది. అప్పట్లో కడప ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ (ప్రస్తుతం తిరుపతి ఏపీఎస్‌బీసీఎల్ డిపో) ఎస్.తిరుపతయ్యతో పాటు ఇతర ఇన్‌స్పెక్టర్లు వరుసగా డి.నాగభూషణం (కోడూరు ప్రస్తుతం రిటైర్డు), ఎల్.రంగా రెడ్డి (జమ్మల మడుగు ప్రస్తుతం గుంటూరు ఎస్‌ఈబీ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్), కె.సహదేవ (ఎర్రగుంట్ల, ప్రస్తుతం పుట్టపర్తి), ఎం.రాధాకృష్ణ (మైదుకూరు ప్రస్తుతం మార్కాపురంఏపీఎస్‌బీసీఎల్ డిపో), ఎస్.విజయకుమార్ (మైదుకూరు, ప్రస్తుతం ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎస్‌ఈబీ డీటీఎఫ్ నంద్యాల), ఎన్.సుభాషిణి (పులివెందుల ఎస్‌ఐ, ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టరు ప్రస్తుతం ప్రొద్దుటూరు ఏపీఎస్‌బీసీఎల్ డిపో ఇన్‌స్పెక్టరు)లు ట్రిబ్యునల్ ముందు తమ వైపు వాదనలను వినిపించారు. వీరి వాదనలతో ఏకీభవించని ప్రభుత్వం అనంతరం ఈ కేసును విచారణ కమిషనుకు అప్పగించింది. కమిషన్ మెంబరుగా కె.వెంకటరామి రెడ్డిని 2023 మే 12న ప్రభుత్వం విచారణ కోసం నియమించింది. విచారణ కమిషన్‌కు సహాయకారిగా అడ్వకేటు వి.వి.ఎస్.ఆర్. కృష్ణా రెడ్డిని ప్రెజెంటింగ్ అధికారిగా కూడా ఏర్పాటు చేసింది. సుదీర్ఘ విచారణల తరువాత ఏడుగురు ఇన్‌స్పెక్టర్ల వాదనలతో ఏకీభవించిన కమిషన్ వీరిపై నమోదయిన అభియోగాలేవీ నిరూపణ కానందున తదుపరి చర్యలను ఉపసంహరించాల్సిందిగా సిఫారసు చేసింది. మొత్తం పూర్వాపరాలను పరిశీలించిన ప్రభుత్వం వచ్చిన అభియోగాల నుంచి విముక్తి కలిగిస్తూ రెవెన్యూ శాఖ (విజిలెన్స్) ముఖ్య కార్యదర్శి ముకేష్‌కుమార్ మీనా ఆదేశాలు జారీ చేశారు.

గండికోట నుంచి సీబీఆర్‌కు నీరు విడుదల

లింగాల, మే 31 (ఆంధ్రజ్యోతి): గండికోట ప్రాజెక్టు నుంచి చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (సీబీఆర్)కు ఎత్తిపోతల ద్వారా విడుదల చేసిన నీరు శనివారం ప్రాజెక్టులోకి చేరింది. సోమవారం గండికోట ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయగా మార్గ మధ్యలో ఎత్తిపోతల పథకాల చెరువులను నింపుకొంటూ రావడంతో శనివారం సీబీఆర్‌లోకి 450క్యూసెక్కుల నీరు చేరింది. ప్రస్తుతం ప్రాజెక్టులో 4.6టీఎంసీల నీరు నిల్వ ఉంది. రెండు మోటర్ల ద్వారా గండికోట నుంచి 1000క్యూసెక్కుల నీటిని సీబీఆర్‌కు అధికారులు విడుదల చేస్తున్నారు.

నేటి నుంచి బాల కార్మికులపై ప్రత్యేక తనిఖీలు

కడప(వినాయకనగర్), మే 31(ఆంధ్రజ్యోతి): పలు రకాల వ్యవస్థల్లో పనిచేస్తున్న బాలకార్మికులను గుర్తించేందుకు ఈనెల 1 నుంచి 30వ తేదీ వరకు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు కార్మికశాఖ ఉప కమిషనర్ శ్రీకాంత్‌నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. దుకాణాలు, వాణిజ్య సంస్థలు, హోటళ్లు, సినిమా థియేటర్లు, మెకానిక్ షాపులు, వెల్డింగ్ షాపుల్లో బాలలను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరన్నారు. కార్మికశాఖ చట్టాలకు వ్యతిరేకంగా ఎక్కడైనా బాలలను పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

వైవీయూ పీజీ కళాశాల ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ శ్రీనివాస్



కడప ఎడ్యుకేషన్,మే 31 (ఆంధ్రజ్యోతి): యోగివేమన విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్‌గా బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ప్రొఫెసర్ టి.శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రిన్సిపాల్ పోస్టుతో పాటు కడపలోని వైవీయూ హాస్టళ్ల (బాలురు, బాలికలు) చీఫ్ వార్డన్‌గా బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ఇది వరకు ప్రిన్సిపాల్, వసతి గృహాల చీఫ్ వార్డన్‌గా పనిచేసిన ఆచార్య ఎస్.రఘునాథరెడ్డి పదవీకాలం పూర్తి కావడంతో ఆ బాధ్యతల నుంచి రిలీవ్ అయ్యారు.

ఎవరి కోసం వేలంపాట..?

అధిక ఆదాయం కోల్పోయిన ఆలయాలు

పత్రికలకు చెబితే గుట్టురట్టు అవుతుందా..?

చెన్నూరు, మే 31 (ఆంధ్రజ్యోతి): మామూలుగా వేలం పాట అంటే ఆ భూములు ఎక్కడ ఉన్నాయో అక్కడ ఉన్న ప్రతి ఒక్కరికీ సమాచారం వెళ్లాలి. ఇందుకోసం కరపత్రాలు ఇవ్వడం, పత్రికల్లో ప్రకటనలు ఇవ్వడం చేయాలి. కానీ ఈవో శ్రీనివాసులు మాత్రం అవేమీ చేయడంలేదు. ఏదో తూతూమంత్రంగా సరిపెడుతూ కొందరిని మాత్రమే అందులోనూ గతంలో భూములు సాగు చేసేవారిని మాత్రమే వేలంపాటలో పాల్గొనేలా చేయడం ఆయన ప్రత్యేకతగా నిలిచిందని చెప్పుకోవచ్చు. ఫలితంగా వందలాది మంది పాల్గొనాల్సిన వేలం పాటలో కనీసం పట్టుమని 20 మంది కూడా రాని పరిస్థితి. చాలా మంది ఆ భూములను వేలం పాటలో దక్కించుకుని సాగు చేసుకుని ఆలయానికి కచ్చితంగా కౌలు చెల్లిస్తామని చెప్పడం జరుగుతున్నా, చెన్నూరులో మాత్రం ఆ పరిస్థితి లేదు. కొందరికి మాత్రమే దక్కేలా చేయడం జరిగింది. అందరికీ తెలిసేలా సమాచారం అందించి వేలం పాట నిర్వహించి ఉండి ఉంటే ఆలయానికి మరింత ఆదాయం వచ్చి ఉండేది కదా అని ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారు.

ఆలయ భూములు కౌలుకు వేలం..: ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయానికి భూముల వేలంలో రూ.89,800, నాగేశ్వరస్వామి ఆలయానికి 58,600, మల్లేశ్వరస్వామి ఆలయానికి 48700 రాగా కొండపేట ఉమామహేశ్వరఆలయానికి 13,800 వేలంలో ఆదాయం వచ్చింది. కాగా శనివారం భూముల వేలం పాట నిర్వహించారు.

ఊరిస్తున్న మబ్బులు



ఐటీఐ బ్రిడ్జిపై శనివారం సాయంత్రం ఆకాశంలో కమ్ముకున్న మబ్బులు

జిల్లా అంతటా ఆకాశం మేఘాలతో కమ్ముకుని ఉంటోంది. అక్కడక్కడా చిరుజల్లులు కురుస్తున్నాయి. రోజంతా ఉబ్బరంతో జనం ఇబ్బంది పడుతున్నారు. వర్షాలు కురిస్తే ఖరీఫ్ పనులు మొదలు పెట్టుకోవచ్చని రైతులు ఆశిస్తున్నారు. కానీ పెద్దవాన పడటం లేదు. అలా అని ఎండా కాయడం లేదు. నిత్యం మేఘాలు ఊరిస్తూ ఉసూరుమనిపిస్తున్నాయి. ముందే రుతుపవనాలు వచ్చినా.. చిరుజల్లులతో తాపం తీర్చడం తప్ప.. నేలను దుక్కులు చేసే వానలు కురవడం లేదు. వరుణదేవా.. ఊరించడం కాదు.. భారీ వర్షం కురిపించు అని జనం వేడుకుంటున్నారు.

- ఫొటో : స్టాఫ్ ఫొటోగ్రాఫర్, కడప

శక్తియాప్ మహిళలకు భద్రత

కడప క్రైం, మే 31 (ఆంధ్రజ్యోతి): శక్తియాప్ మహిళలు, బాలికల రక్షణ కోసం ఆపద సమయంలో ఎంతగానో ఉపయోగపడుతుందని శక్తిటీం మహిళా ఎస్ఐ శాంతమ్మ అన్నారు. శక్తి యాప్ ఆవశ్యకత, ప్రాధాన్యత గురించి శనివారం కడప నగరంలోని ప్రభుత్వ దంత వైద్యశాల విద్యార్థులకు శక్తి టీం మహిళా ఎస్ఐ శాంతమ్మ ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పారామెడికల్ పరీక్షలను వాయిదా వేయాలి

కడప మారుతీనగర్, మే 31 (ఆంధ్రజ్యోతి): పారామెడికల్ అకడమిక్ ఇయర్ పూర్తి కాకముందే పరీక్షల నోటిఫికేషన్ ఇవ్వడం సరైంది కాదని, వాయిదా వేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలరాజు అన్నారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇదిలా ఉండగా కడప రిమ్స్ మెడికల్ కళాశాలలో హెచ్‌వోడీగా విధులు నిర్వహిస్తున్న అధికారిణి సంబంధిత డీఎంఎల్‌టీ విద్యార్థుల పట్ల వ్యక్తిగత కక్షపూరితంగా విద్యార్థుల హాజరు శాతం సరిగాలేదని పరీక్షల ఫీజు చెల్లించకుండా అడ్డుకోవడం సరైంది కాదన్నారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షకార్యదర్శులు అఖిరానంద్, తేజా, జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్, చైతన్య పాల్గొన్నారు.

నేటి నుంచి యోగా ఉచిత శిక్షణ

పులివెందుల రూరల్, మే 31 (ఆంధ్రజ్యోతి): నేటి నుంచి 21వ తేదీ వరకు ఏర్పాటుచేసిన ఉచిత యోగా శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రాముడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం 4గంటల నుంచి 5గంటల వరకు పురపాలక సంఘ కార్యాలయ ఆవరణంలో ఈ శిక్షణ ఉంటుందని, ఆసక్తి గల వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నాణ్యమైన విత్తనాలను విక్రయించండి

వీరపునాయునిపల్లె,మే 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని విత్తన విక్రేతలు రైతులకు నాణ్యమైన,అనుమతి గల విత్తనాలను మాత్రమే విక్రయించాలని ఏవో శ్యామ్ బాబు తెలిపారు. శనివారం మండలంలోని విత్తనదుకాణాలను తనిఖీ చేశారు. మండలంలోని ప్రతి దుకాణదారుడు నిబంధనలకు లోబడే విక్రయాలు జరపాలని సూచించారు. ఎంఆర్‌పీకి లోబడే విక్రయాలు జరపాలని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే స్టాక్ రిజిస్టర్లు, ధరల పట్టీని పరిశీలించారు. రైతులు కూడా కొన్న ఎరువులు, విత్తనాలు,పురుగు మందులకు తప్పనిసరిగా రసీదులు పొందాలని కోరారు. అనుమతి ఉన్న దుకాణదారుల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు.

టీడీపీ కార్యకర్తకు పరామర్శ



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మాధవి, శ్రీనివాసరెడ్డి

కడప ఎర్రముక్కపల్లె, మే 31(ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టీడీపీ కార్యకర్త కిరణ్ కుమార్‌ను కడప ఎమ్మెల్యే మాధవి, పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి శనివారం పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును కిరణ్‌కుమార్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఖర్చుల నిమిత్తం రూ.40వేలు ఆర్థిక సాయ అందించారు. అలాగే వైద్యానికి కావాల్సిన పూర్తి ఖర్చులు భరిస్తామని హామీ ఇచ్చారు. కిరణ్‌కుమార్ కుటుంబానికి పార్టీ అధిష్ఠానం అండగా ఉంటుందని, అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

శిక్షణ తరగతులు వాయిదా వేయాలి

కడప ఎడ్యుకేషన్, మే 31 (ఆంధ్రజ్యోతి): సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జరుప తలపెట్టిన ఉపాధ్యాయ శిక్షణ తరగతులను వాయిదా వేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజ, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్‌బాబు తెలిపారు. శనివారం కడపనగరం యూటీఎఫ్ భవన్‌లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ నరసింహరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడ కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శులు సివిరమణ, ఏజాస్ అహ్మద్, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రకాష్‌బాబు, గంగన్న, అస్లాంబాష, శ్రీనివాసులు, విజయ్‌కుమార్, మహబూబ్ బాష తదితరులు పాల్గొన్నారు.

పొగాకు రహిత సమాజాన్ని నిర్మిద్దాం



రిమ్స్ వద్ద ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కడప సెవెన్ రోడ్స్,మే 31 (ఆంధ్రజ్యోతి): పొగాకు రహిత సమాజాన్ని నిర్మిద్దామని డీఎంహెచ్‌ఓ నాగరాజు, జిల్లా పొగాకు నియంత్రణ అధికారి డాక్టర్ రమేష్ పేర్కొన్నారు. శనివారం స్థానిక రిమ్స్ వద్ద ప్రపంచ పొగకు వ్యతిరేక దినోత్సవ కార్యక్రమం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.

'అధికారం కోల్పోతే నాయకుల పరిస్థితి ఏమిటో ఆలోచించండి'



మాట్లాడుతున్న సతీష్‌రెడ్డి

వేంపల్లె,మే 31 (ఆంధ్రజ్యోతి): రెడ్ బుక్ చూసి వైసీపీ నాయకులు, కార్యకర్తలు భయపడుతున్నారని చెప్పడం చూస్తుంటే భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం అధికారం కోల్పోతే ఆ నాయకుల పరిస్థితి ఏమిటో ఆలోచించాలని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి హెచ్చరించారు. వేంపల్లెలో శనివారం వైసీపీ ఆధ్వర్యంలో జగనన్న మిషన్ లోగో ఆవిష్కరించారు. రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామల, మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీనాయకులు,కార్యకర్తలను బెదిరిస్తున్న రెడ్‌బుక్ రాజ్యాంగ వేత్తను భవిష్యత్తులో విడిచిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి,మండల కన్వీనర్ చంద్ర ఓబుళరెడ్డి, జిల్లాలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'వైఎస్ విగ్రహాలకు టీడీపీ జెండాలు కట్టడం సరైంది కాదు'

కడప మారుతీనగర్, మే 31 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కడపలో జరిగిన మహానాడు సందర్భంగా పులివెందుల లోని పలు కూడళ్లలో వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు టీడీపీ జెండాలు, తోరణాలు కట్టడం సరైంది కాదని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

మాతృభాషతోనే మనుగడ సాధ్యం

కడప ఎడ్యుకేషన్, మే 31 (ఆంధ్రజ్యోతి): మాతృభాషతోనే మనుగడ సాధ్యం అవుతుందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమీర్‌బాబు తెలిపారు. శనివారం కడప నగరంలోని క్రీసెంట్ ఇంగ్లీష్ మీడియం బాలికోన్నత పాఠశాలలో 40రోజుల పాటు ఉచిత ఉర్దూ శిక్షణ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ అధ్యక్షుడు సత్తార్ ఫైజి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మస్తాన్ బాష, జిలాని బాష, డీసీసీ మాజీ అధ్యక్షుడు నజీర్ అహ్మద్, అంజుమన్ కార్యవర్గ సభ్యులు అయ్యూబ్, సిరాజుద్దీన్ బుఖారి, రహమతుల్లా, ఇర్షాద్ అహ్మద్ వహిద్ పాల్గొన్నారు.

రేషన్ షాపుల ద్వారా నిత్యావసరాల సరుకులు

లింగాల, మే 31 (ఆంధ్రజ్యోతి): నిత్యావసర సరుకులను జూన్ 1 నుంచి రేషన్ డీలర్ల ద్వారానే పంపిణీ చేయడం జరుగుతుందని తహసీల్దార్ ఈశ్వరయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఇక నుంచి రేషన్ షాపుల ద్వారానే ప్రతినెలా 1 నుంచి 15వ తేదీ వరకు పంపిణీ జరుగుతుందన్నారు.



వైవీయూ అభివృద్ధిలో

ఆచార్య రఘునాథరెడ్డి సేవలు ప్రశంసనీయం

కడప ఎడ్యుకేషన్, మే 31 (ఆంధ్రజ్యోతి): వైవీయూ అభివృద్ధిలో రఘునాథరెడ్డి సేవలు ప్రశంసనీయమని విశ్వవద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు అన్నారు. శనివారం విశ్వవిద్యాలయ పీజీ కళాశాల ప్రిన్సిపాల్‌గా రెండేళ్ల పదవీకాలం పూర్తికావడంతో ప్రొఫెసర్ రఘునాథరెడ్డిని వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పద్మ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుభద్రతపై అవగాహన

కడప క్రైం, మే 31 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత పై విస్తృతంగా పోలీసులు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. శనివారం జిల్లా వ్యాప్తంగా పోలీసుస్టేషన్ల పరిధిలోని విద్యార్థులకు యువతకు, ఆటో, ట్యాక్సీ లారీ డ్రైవర్లకు ద్విచక్ర వాహన దారులకు అవగాహన కల్పించారు.

పదవీ విరమణ పొందడం అభినందనీయం

కడప క్రైం, మే 31 (ఆంధ్రజ్యోతి): సుదీర్ఘకాలం పాటు పోలీసుశాఖకు విశేష సేవలందించి పదవీ విరమణ పొందడం అభినందనీయమని ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలలో మే నెలాఖరున పదవీ విరమణ పొందిన ఏఎస్ఐలు మోహన్‌రావు, పి.భాస్కర్, రామన్న ఏఆర్ హెచ్‌సీ, డీఆర్‌ఏ, కడప, టూటౌన్ హెచ్‌సీ బి.నారాయణ నుఎస్పీ శాలువా కప్పి సన్మానించి జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ రమణయ్య, ఏఆర్ డీఎస్పీ కె.శ్రీని వాసరావు, ఆర్ఐ ఆనంద్, వీరేశ్, శ్రీశైలరెడ్డి, శివ రాముడు, టైటస్, డీపీవో ఏవో జ్యోతి, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేశ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, పదవీ విరమణ పొందిన కుటుంబ సభ్యులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు



పింఛను అందచేస్తున్న చైతన్యరెడ్డి

పెండ్లిమర్రి, మే 31 (ఆంధ్రజ్యోతి):అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి తెలిపారు. నందిమండలం గ్రామంలో శనివారం సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్లాడుతూ ఎన్నికలప్పుడు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల అమలుతో పాటు,ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు గంగిరెడ్డి,క్లస్టర్ ఇన్‌చార్జ్ కిషోర్ కుమార్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి,రెడ్డయ్య పాల్గొన్నారు.


మహానాడు ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుతాం

చెన్నూరు, మే 31 (ఆంధ్రజ్యోతి): మూడురోజులపాటు కడపనగరంలో జరిగిన మహానాడు ప్రాంగణ ప్రాంతాలన్నీ పరిశుభ్రంగా ఉంచుతామని ఎవరికీ ఎలాంటి సందేహం వద్దని మండల కన్వీనరు కె.విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు చెన్నూరులో శనివారం ఆయన మాట్లాడుతూ మహానాడు ప్రాంగణం శుభ్రంచేయకుండా పలురకాల ప్లాస్టిక్ వ్యర్థాలు అక్కడే వదిలేశారని కొందరు అనడం జరిగిందని అలాంటి వాటికి టీడీపీ నేతలుఎవరూ అవకాశం ఇవ్వరని అన్నారు. ఎమ్మెల్యే పుత్తాక్రిష చైతన్యరెడ్డి ఆధ్వర్యంలో రెండురోజుల పాటు మహానాడు ప్రాంగణమంతా పూర్తి పరిశుభ్రంగా ఉంచుతామని ఆదివారం నుంచే అక్కడ 10 నుంచి 20 మంది కూలీలు మొత్తం ఈ ప్రాంతాన్ని శుభ్రం చేస్తారని ఆయన తెలిపారు.టీడీపీ పరిశుభ్రతకు, స్వచ్ఛాంధ్రకు కట్టుబడి ఉందన్నారు.

వైసీపీ హయాంలో జరిగిన అభివృద్ధిని తెలియజేస్తాం

పులివెందుల రూరల్, మే 31 (ఆంధ్రజ్యోతి): వైసీపీ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేస్తామని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామల అన్నారు. శనివారం ఉదయం పులివెందులలో వైసీపీ హయాంలో జరిగిన నిర్మాణాలను, అభివృద్ధి పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత (మెయిన్) పాఠశాలను ఆమె సందర్శించారు. అనంతరం నల్లపురెడ్డిపల్లె సమీపంలో నిర్మించిన కోల్డ్‌స్టోరేజీని పరిశీలించారు.

రక్తదాన శిబిరం విజయవంతం



రక్తదానం చేస్తున్న డాక్టర్ మహబూబ్ అలీ

కడప సెవెన్ రోడ్స్,మే 31 (ఆంధ్రజ్యోతి):మెడికేర్ హాస్పిటల్‌లో డాక్టర్ మహబూబ్ అలీ , ఖూన్‌కారిస్తా తారిఖ్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం అయినట్లు తెలిపారు. ఈ శిబిరంలో డాక్టర్‌తో పాటు దాదాపు 15 మంది రక్తదానం చేశారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ అన్ని దానాల్లో రక్తదానం చాలా ఉత్తమమైందని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం వలన ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చన్నారు.

ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు



జయసింహరాజును సత్కరిస్తున్న గిరిధర్‌రెడ్డి

కడప మారుతీనగర్, మే 31 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని ఆర్టీసీ జోనల్ వర్క్ షాపు అసిస్టెంటు వర్క్స్ మేనేజరు గిరిధర్‌రెడ్డి అన్నారు. ఆ మేరకు ఏపీఎస్ ఆర్టీసీ జోనల్ వర్క్‌షాపులో 35 ఏళ్ల పాటు అసిస్టెంటు మెకానిక్‌గా సేవలందించిన కొండూరు జయసింహరాజు పదవీ విరమణ చేయడం జరిగింది. అందుకుగాను ఆంధ్రప్రదేశ్ ప్రజా ట్రాన్స్‌పోర్టు ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆయనను వర్క్‌షాపులో తోటి వర్క్‌షాపు ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంటు వర్క్స్ మేనేజరు రవీంద్రబాబు, అసిస్టెంటు ఇంజనీరు (మెకానికల్) మహేంద్ర, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసయ్య, అధ్యక్ష కార్యదర్శులు రామాంజనేయులు అంకిరెడ్డి, జోనల్ ఉపాధ్యక్షుడు నారాయణ, బంధుమిత్రులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

'గొడ్డలి పోటు దినం జరుపుకోవాలి'



మాట్లాడుతున్న హరిప్రసాద్

కడప ఎర్రముక్కపల్లె,మే 31 (ఆంధ్రజ్యోతి): వైసీపీ వెన్నుపోటు దినోత్సవం కాదు గొడ్డలి పోటు దినోత్సవం నిర్వహించుకోవాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్ అన్నారు. శనివారం కడప నగరంలో హరి టవర్స్‌లో విలేకరులతో మాట్లాడుతూ గొడ్డలిపోటుతో సొంత చిన్నాన్నను చంపిన జగన్ మోహన్‌రెడ్డి, వైసీపీ నేతలు వెన్నుపోటు గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తల్లిని, చెల్లిని రోడ్డున పడేసిన జగన్‌ను నిలదీయలేని మీరు వెన్నుపోటుదారులని చెప్పారు. నాయకులు గంధం ప్రసాద్, రామచంద్రయ్యసాయి పాల్గొన్నారు.

చైర్మన్ వరప్రసాద్‌కు ఛాతినొప్పి : రిమ్స్‌లో చికిత్స

పులివెందుల, మే 31 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌కు చాతినొప్పి రావడంతో జైలు అధికారులు కడప రిమ్స్‌కు తరలించారు. మే 28న టీడీపీ జెండాలు, ఫ్లెక్సీలను ధ్వంసం చేసిన ఘటనకు సంబంధించి మున్సపల్ చైర్మన్ వరప్రసాద్ రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఆయనకు ఛాతినొప్పిరావడతో స్థానిక ఆసుపత్రికి తరలించగా అక్కడి నుంచి కడప రిమ్స్‌కు తరలించినట్లు తెలిసింది. రిమ్స్‌లో ప్రస్తుతం చికిత్స పొందుతున్నట్లు సమాచారం.

'సామాజిక న్యాయం గురించి చెప్పుకోవడం హాస్యాస్పదం'

వేంపల్లె, మే 31 (ఆంధ్రజ్యోతి): సామాజిక న్యాయం గురించి టీడీపీ గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదమని కాంగ్రెస్‌పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి అన్నారు. శనివారం వేంపల్లెలో ఆయన మీడియాతో మాట్లాడుతూ టీడీపీపుట్టక ముందే, చంద్రబాబు రాజకీయాలలోకి రాకముందే కాంగ్రెస్ పార్టీ విద్య, ఉద్యోగాలలో ఎస్సీలకు15శాతం, ఎస్టీలకు 6శాతంరిజర్వేషన్లు కల్పించిందన్నారు.

రోడ్డు సరే.. మట్టికుప్పలేంటి..?

దువ్వూరు, మే 31 (ఆంధ్రజ్యోతి): తారు రోడ్డు ఏర్పాటు చేశారు. మరి రోడ్డు పక్కన ఉన్న రాళ్లు, మట్టి కుప్పలను పట్టించుకోకపోవడం ఏమిటంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ పరిస్థితి దువ్వూరు మండలం మూడిండ్లపల్లెలో నెలకొంది. ఇక్కడ ఆర్‌అండ్‌బీ పరిధిలోని రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరై తారు పనులు పూర్తి చేశారు. వాటిని పూర్తి చేసి మూడు నెలలు అవుతున్నా రోడ్డు పక్కన వేసిన రాళ్లకుప్పలను అలాగే వదలివేయడంతో వర్షాకాలంలో ఆ రాళ్లకుప్పలు రోడ్డుపైకి వచ్చి రోడ్డు దెబ్బతినే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని గరుగుల మెట్ట వద్ద నుంచి మూడిండ్లపల్లె వరకు తారు రోడ్డు, అక్కడి నుంచి చిన్నబాకరాపురం వరకు రోడ్డు ప్యాచింగ్ పనులు చేశారు. ఈ సమయంలో ఇరువైపుల లూజుమట్టిని తొలగించి గ్రావెల్‌తో నింపి చదును చేయాల్సి ఉంది. రోజులు గడిచినా సదరు అసంపూర్తి పనులు చేయించేందుకు అధికారులు శ్రద్ధ చూపడంలేదని ఈ ప్రాంతవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వర్షాలు పడే సమయం ఆసన్నమైంది. వానలు పడితే వర్షపునీరు రోడ్డుమీద నిలబడే అవకాశం ఉంది. ఇలా జరిగితే తారు రోడ్డు అనతికాలంలోనే దెబ్బతినే అవకాశం ఉందని ప్రజలు వాపోతున్నారు.



రోడ్డు పక్కన వదిలేసిన లూజు తారు, మెటల్ రాళ్లు

ఆర్‌అండ్‌బీ డీఈ ఏమన్నారంటే: త్వరలోనే రోడ్డు పక్కన వేసిన రాళ్లకుప్పలను తొలగిస్తామని ఆర్‌అండ్‌బీ డీఈ శివకుమార్ తెలిపారు. రోడ్డు పక్కన వేసిన రాళ్ల కుప్పల విషయమై ఆర్‌అండ్‌బీ డీఈ శివకుమార్‌ను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా పెండింగ్ పనిని కాంట్రాక్టర్‌తో తొందరలోనే పూర్తి చేయిస్తామని పేర్కొన్నారు.

శేషవాహనంపై శ్రీనివాసుడు దర్శనం

బద్వేలుటౌన్, మే 31 (ఆంధ్రజ్యోతి) : స్థానిక గోవింద య్యమఠం కొం డా అవధూత ఆశ్రమ ఆవరణలో వెలసిఉన్న శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణవేంకటేశ్వర స్వామి ఆలయ ఏకాదశ వార్షిక బ్ర హ్మోత్సవాల్లో భా గంగా శనివారం స్వామివారు శేషవాహనంపై భక్తులకు దర్శన మిచ్చారు. అంతకు ముందు తెల్లవారుజాము నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషే కాలు ఉదయం ధ్వజారోహనం, కుంభప్రతిష్ఠ, అగ్నిప్రతిష్ఠ, నిత్యహోమం నిర్వ హించారు.

లక్ష్మీనరసింహస్వామికి పూజలు

బద్వేలు రూరల్, మే 31 (ఆంధ్రజ్యోతి): వల్లెరవారిపల్లెలో వెలసిన లక్ష్మీ నరసింహ స్వామికి శనివారాన్ని పురస్కరించుకుని వేకువ జామునే ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు స్వామివారిని దర్శనమిచ్చారు. మధ్యాహ్నం ఒంటేరు సాంబయ్య కుటుంబ సభ్యులు భక్తులకు అన్నదాన కైంకర్యాని నిర్వహించారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

బద్వేలు టౌన్/ పోరుమామిళ్ల, మే 31 (ఆంధ్రజ్యోతి): సీఎం సహాయనిధి పేదలకు ఒక వరంలాంటిదని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ ఇన్‌చార్జి రితేష్‌రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధికింద 10 మంది లబ్ధిదారులకు రూ.4,95,253 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. పోరుమామిళ్లకు చెంది న సుంకేసుల సుభద్రకు రూ.45వేల సీఎం రిలీఫ్‌ఫండ్‌ను వారు అందించారు. రంగసముద్రం ఎంపీటీసీ కల్వకూరి రమణ, . కల్వకూరి రమేశ్, చెరకూరి కేశవ, కల్వకూరి శివకుమార్ పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితీష్‌రెడ్డి

కలసపాడులో: మండల పరిధిలోని చింతలపల్లె గ్రామానికి చెందిన గాలి రాములుకు రూ.50,250, ముదిరెడ్డిపల్లెకు చెందిన షేక్ చాంద్ బాషాకు రూ.40,787, బలిజపల్లెకు చెందిన తిరుమలమ్మకు రూ.23,400 చెక్కులను విజయమ్మ, రితీష్‌రెడ్డిలు అందించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ రంతు, మాజీ జడ్పీటీసీ భూపాల్‌రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు పట్టాభిరెడ్డి, యువనా యకులు శ్రావణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

కాశినాయనలో: మండలంలోని బాలాయపల్లె గ్రామానికి చెందిన కల్లూరి నరసింహారెడ్డికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.36 వేల రూపాయల చెక్కును విజయమ్మ, రితేష్‌కుమార్‌రెడ్డిలు అందజే శారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు బసిరెడ్డి రవీంద్రారెడ్డి, డి.క్రిష్టారెడ్డి, పి.జయరామిరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాలకు అటానమస్ హోదా

ప్రొద్దుటూరు టౌన్, మే 31 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు అందిస్తున్న ఉత్తమ విద్యా ప్రమాణాలను గుర్తించిన యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ తమ కళాశాలకు అటానమస్ హోదా ఇచ్చిందని గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ నాగూర్ తెలిపారు. శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మే 29 నుంచి అయిదు సంవత్సరాలపాటు తమ కళాశాలకు అటానమస్ హోదా ఉంటుందన్నారు. 2009లో కళాశాల ప్రారంభించినప్పటి నుంచి 16 సంవత్సరాలుగా విద్యార్థినులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. అటానమస్ హోదా వలన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, రీసెర్చ్ ఓరియంటెడ్ కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని తెలిపారు. క్యాంపస్ సెలక్షన్స్, ఉద్యోగ అవకాశాల్లో తమ కళాశాల విద్యార్థులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. అటానమస్ హోదా రాయడానికి కృషి చేసిన కళాశాల అధ్యాపకులు, సిబ్బందిని అభినందించారు. ప్రిన్సిపాల్ రామసుబ్బమ్మ మాట్లాడుతూ తమ కళాశాలలో నాణ్యమైన విద్యాప్రమాణాలతోనే 2023లో బి++ గ్రేడ్ లభించిందని, 2025లో అటానమస్ హోదా వచ్చిందన్నారు. ఈ సంవత్సరం నుంచి ప్రతి విద్యార్థికి ప్లేస్‌మెంట్స్‌లో అవకాశం కల్పించడానికి కృషి చేస్తామన్నారు. 99 శాతం మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. మొదటి, రెండవ సంవత్సరం నుంచి విద్యార్థులకు పరిశ్రమల్లో ఇంటర్న్‌షిప్ చేయిస్తామని పేర్కొన్నారు.



హోదా పత్రాన్ని చూపుతున్న కళాశాల డైరెక్టర్ మాబు, ప్రిన్సిపాల్ రామసుబ్బమ్మ

కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు మంచిరోజులు

● మహానాడులో సీఎం ప్రకటన హర్షణీయం ● టీడీపీ నేత భూపేశ్‌రెడ్డి

జమ్మలమడుగు, మే 31 (ఆంధ్రజ్యోతి):కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు మంచిరోజులు రానున్నాయని జమ్మలమడుగు టీడీపీ ఇన్‌చార్జి దేవగుడి భూపేశ్‌రెడ్డి అన్నారు. కడపలో మహానాడు పసుపు పండుగలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జమ్మలమడుగులో జూన్ నెల 12వ తేదీ లోపు ఉక్కు పరిశ్రమ పనులు ప్రారంభిస్తామని చెప్పడం హర్షించదగ్గ విషయమన్నారు. శనివారం జమ్మలమడుగు టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో మహానాడు సభకు జమ్మలమడుగు నియోజకవర్గం నుంచి వేలాది మంది కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలి వచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. జమ్మలమడుగు నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు తరలి వచ్చి మహానాడు సభను విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ సింగంరెడ్డి నాగేశ్వరరెడ్డి, రాయల్ కిరణ్, కర్నాటి రామాంజనేయరెడ్డి, పొన్నతోట శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి

రెండవ అదనపు జిల్లా జడ్జిచే సబ్ జైలు తనిఖీ

ప్రొద్దుటూరు , మే 31 (ఆంధ్రజ్యోతి) : ప్రొద్దుటూరులోని సబ్ జైలును రెం డవ అదనపు జిల్లా జడ్జి సత్యకుమారి తనిఖీ చేశారు. శనివారం స్థానిక సబ్ జైలులో ఖైదీలను సమావేశ పరిచి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించా రు. జైలులో ఖైదీలకు ఉన్న హక్కుల ను గురించి వారికి అందిస్తున్న ఆహారంతో పాటు వసతులు న్యాయ సేవల పై కూడా ఆరా తీశారు. ఉచిత న్యాయ సేవలకు 15100 నెంబరు న్యాయసహాయం చేయడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



సబ్ జైలు ఖైదీలను విచారిస్తున్న జడ్జి సత్యకుమారి

ఆధార్‌తో పోస్టల్ ఖాతాలు అనుసంధానం చేసుకోండి

ప్రొద్దుటూరు , మే 31 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల సొమ్ము నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి వెళ్ళాలంటే ఆధార్‌తో పోస్టల్ ఖాతాలను అనుసంధానం చేసుకోవాలని పోస్టల్ సూపరింటెండెంట్ జి కిరణ్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోసుమారు 2.83 లక్షలమందికి ఎన్‌పీసీఐ మ్యాపర్‌లో ఆధార్ సీడింగ్ కాకపోవడం వలన వాళ్లకి సంక్షేమ ఫలాలు పొందే అవకాశం లేదన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు ప్రొద్దుటూరు డివిజన్ పరిధిలోని పోస్టల్ కార్యాలయాల్లో జూన్ 4వ తేదీ వరకు ఆధార్‌తో ఖాతాల అనుసంధానం చేస్తారన్నారు. 18 సంవత్సరాలు నిండి ఖాతాలేని ప్రతి లబ్ధిదారుడు కొత్త ఖాతాలను ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ అకౌంట్ ఆధార్ అనుసంధానంతో ఓపెన్ చేయగలరన్నారు. హెడ్ పోస్టాఫీసులో ఈ సౌకర్యం ఉందని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

డిగ్రీ కళాశాల అభివృద్ధికి ప్రజలు సహకరించాలి

జమ్మలమడుగు, మే 31 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు న్యాక్‌లో బి-గ్రేడ్ ఎంపికైందని ఇందుకు ప్రజలు కళాశాల అభివృద్ధికి అన్ని విధాల సహకరించాలని జమ్మలమడుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం జమ్మలమడుగు ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్ని వసతులు ఉన్నాయని, ప్రైవేటు కళాశాలలకు దీటుగా విద్యను బోధిస్తున్నామని తెలిపారు. కళాశాలకు గ్రేడ్-బి రావడమేకాక అడ్మిషన్లు సైతం త్వరలో ప్రారంభం అవుతాయన్నారు.

దళితులపై దాడులను అరికట్టాలి

ప్రొద్దుటూరు టౌన్, మే 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా దళితులపై దాడులను అరికట్టాలని, దళిత మహిళల అత్యాచారాలను అడ్డుకోవాలని రాష్ట్ర మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు రామాజి ఇమ్మానుయేల్ డిమాండ్ చేశారు. శనివారం సంఘం కార్యాలయం నుంచి పాత బస్టాండులోని అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినోద్‌కుమార్, రాష్ట్ర గౌరవాధ్యక్షుడు మురళీ ప్రసాద్, ఉపాధ్యక్షుడు వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి సాగర్, తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మాలమహానాడు నాయకులు



తెల్లవారుజాము నుంచే పెన్షన్ల పంపిణీ

మైదుకూరు రూరల్ ,మే 31(ఆంధ్రజ్యోతి) :మైదుకూరు మున్సిపాలిటీ, మండలంలో శనివారం తెల్లవారు జాము నుంచే పెన్షన్ల పంపిణీని అధికారులు ప్రారంభించారు. 1వ తేది ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే పెన్షన్ల ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. మున్సిపాలిటీలో 4,968 పెన్షన్లు ఉండగా అందులో 89 శాతం, మండలంలో మొత్తం 7,833 పెన్షన్లు ఉండగా అందులో సుమారు 87 శాతం పంపిణీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులరెడ్డి, ఎంపీడీఓ రమణారెడ్డి ,సచివాలయం ఉద్యోగులు తెలిపారు.

సచివాలయ సిబ్బందికి గాయాలు

కొండాపురం, మే 31 (ఆంధ్రజ్యోతి) : పెన్షన్ పంపిణీకి వస్తుండగా శనివారం ఇద్దరు సచివాలయ సిబ్బందికి గాయాలయ్యాయి. మండలంలోని దత్తాపురం సచివాలయంలో సర్వేయర్‌గా పనిచేస్తున్న శశి, తాళ్లప్రొద్దుటూరు సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న జయలక్ష్మిలు బైకుపైన తాడిపత్రి నుంచి పెన్షన్ డబ్బులతో బయలుదేరారు. తాడిపత్రి ఊరి బయటకు రాగానే పెట్రోల్‌బంకు సమీపంలో బైకుకు అడ్డంగా కుక్క దూరడంతో బైక్ కింద పడింది. దీంతో వారిద్దరికి గాయాలైనట్లు ఎంపీడీవో నాగప్రసాద్ తెలిపారు. వారిలో శశిని అనంతపురం, జయలక్ష్మిని తాడిపత్రి ఆసుపత్రులకు తరలించినట్లు ఎంపీడీవో తెలిపారు.పెన్షన్ డబ్బులను ఇతర సిబ్బందితో పంపిణీ చేసినట్లు తెలిపారు.



అయ్యప్పస్వామికి వార్షికోత్సవ పూజలు

ఖాజీపేట, మే 31 (ఆంధ్రజ్యోతి): పూసలుకొట్టాలు గ్రామంలో నిర్మించిన అయ్యప్పస్వామికి వార్షికోత్సవంను పురష్కరించుకుని శనివారం ఉదయం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి హోమాలు చేపట్టారు. స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. భక్తులకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు పీవీ క్రిష్టారెడ్డి పేర్కొన్నారు.

యువతకు వ్యక్తిగత రుణాలు ఇవ్వాలని వినతి

జమ్మలమడుగు, మే 31 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగు పట్టణంలో చదువుకున్న నిరుద్యోగ యువతీ, యువకులకు అందరికీ వ్యక్తిగత రుణాలు బ్యాంకుల ద్వారా ఇవ్వాలని డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్ కోరారు. శనివారం ఆ మేరకు జమ్మలమడుగు పట్టణంలోని కెనరా బ్యాంకు మేనేజర్ ప్రవీణ్‌కు వినతి పత్రం అందించారు. యువకులకు ఉపాధి అవకాశాల కోసం రుణాలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. . తెలంగాణా ప్రభుత్వం తరహాలో రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ పట్టణాధ్యక్షులు యల్లయ్య, ఉపాధ్యక్షులు సుబహాన్ తదితరులు పాల్గొన్నారు.

జీవోనెం.77ను వెంటనే రద్దు చేయాలి

జమ్మలమడుగు, మే 31 (ఆంధ్రజ్యోతి): పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తున్న జీవోనెం.77ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని పీఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ శంకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయంలో ఏవో నిజామ్‌కు వినతి పత్రం అందజేశారు. 2020 డిసెంబరులో గత వైసీపీ ప్రభుత్వం ప్రైవేటు యూనివర్సిటీలు, పీటీ సెంటర్లు, ఇంజనీరింగ్ కళాశాలలు తదితర కళాశాలలు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వబోమని, చీకటి జీవో విడుదల చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ నాగేంద్రబాబు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

కాశినాయన మే31 (ఆంధ్రజ్యోతి): రోడ్డు భద్రతా నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడిపితే కఠినచర్యలు తప్పవని ఎస్ఐ యోగేంద్ర పేర్కొన్నారు.శనివారం ఓబులాపురం మూడురోడ్ల కూడలిలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నడుపుతున్న వారి నుంచి జరిమానాలను వసూలు చేశారు.కార్యక్రమంలో ఏఎస్ఐలు రమణ, ఖాదరయ్య వెంకటసుబ్బయ్య బాబు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



వాహనదారుల పత్రాలు పరిశీలిస్తున్న ఎస్ఐ యోగేంద్ర

కేంద్రానికి ధన్యవాదాలు తెలిపిన బీజేపీ నాయకులు

పోరుమామిళ్ల, మే 31 (ఆంధ్రజ్యోతి): బద్వేలు - నెల్లూరు నాలుగు రహదా రుల కారిడార్ నిర్మాణానికి ప్రధాన మంత్రి సారథ్యంలో కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపడం పట్ల కూటమి నాయకులు నాగేంద్ర, పండరి, రమణాచారి, శ్రీనివాసులరెడ్డి, జయరాం ధన్యవాదాలు తెలిపారు. శనివారం వారు విలేకర్లతో మాట్లాడుతూ కారిడార్‌కు నిధులు కేటాయించడం నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడతాయన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కూటమి నాయకులు

విద్యార్థులకు పరీక్ష సామగ్రి వితరణ

కలసపాడు,మే 31 (ఆంధ్రజ్యోతి): కలసపాడులోని ఆర్‌సీఎం చర్చి క్యాంపస్‌లో వేసవి శిక్షణ శిబిరంలో సుమారు వంద మంది విద్యార్థులకు శనివారం పరీక్ష సామగ్రిని అందజేశారు. ఉప్పలూరు గ్రామానికి చెందిన రజనీకాంత్‌రెడ్డి తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వాటిని అందజేశారు. అలాగే శాంతిప్రేమ సేవసమాజం తరఫున చిత్తా రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు, వివేకానంద పుస్తకాలను ఫాదర్ మనోహర్ అందజేశారు. ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేయడంలోనే గుర్తింపు

రాజుపాళెం, మే 31 (ఆంధ్రజ్యోతి):అధికారులు ప్రజలకు మంచి సేవలు అందించినప్పుడే గుర్తింపు లభిస్తుందని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ బచ్చల పుల్లయ్య అన్నారు . శనివారం మండల వెలుగు కార్యాలయంలో ఎంపీడీవో రమణారెడ్డి పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎంపీడీవోను ఆదర్శంగా తీసుకుని మిగతా అధికారులు బాగా పనిచేయాలని సూచించారు. పదవీ విరమణ చేసిన ఎంపీడీవోను మండల పరిషత్ సిబ్బంది, కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం రెవెన్యూ సిబ్బంది ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు మల్లిఖార్జునరెడ్డి, వెంకటశివ, కడప డిప్యూటీ సీఈవో మైథిలి, అనంతపురం జడ్పీ సీఈవో రామచంద్రారెడ్డి, తహసీల్దారు వెంకటే శ్వర్లు, ఎంపీపీ సలోని, ఉప ఎంపీపీ ఎస్‌ఏ నారాయణరెడ్డి.. మిగతా మండలాల ఎంపీడీవోలు పాల్గొన్నారు.



ఎంపీడీవో పదవీ విరమణ సభలో మాట్లాడుతున్న బచ్చల పుల్లయ్య

హామీల అమలులో చేతులు ఎత్తేసిన ప్రభుత్వం

జమ్మలమడుగు, మే 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలలో సూపర్-6 అమలు చేయలేక చేతులెత్తేసిందని ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి విమర్శించారు. శనివారం జమ్మలమడుగులోని వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకులతో ఆయన సమావేశమై మాట్లాడారు. ఈ మేరకు స్థానిక నాయకులతో కలిసి పోస్టర్లు విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుపరచడంలేదన్నారు. జూన్ 4వ తేదీ వైసీపీ అధిష్టానం మేరకు చేపట్టబోయే వెన్నుపోటు కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు మల్కిరెడ్డి హనుమంతరెడ్డి, గజ్జెల లక్షుమయ్య, దేవగుడి చంద్రశేఖర్‌రెడ్డి, పోరెడ్డి మహేశ్వరెడ్డి, విష్ణు, దన్నవాడ మహేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీడీపీవో సావిత్రి సేవలు మరువలేనివి

చాపాడు, మే 31 (ఆంధ్రజ్యోతి): చాపాడు ప్రాజెక్టు ఐసీడీఎస్ సీడీపీవో సావిత్రి చిన్నారులకు చేసిన సేవలు మరువలేనివని జిల్లా స్త్రీ సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీలక్ష్మి, ఎంపీపీ లక్షుమయ్య అన్నారు. సీడీపీవో సావిత్రి శనివారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా చాపాడులోని వైఎస్ కల్యాణ మండపంలో ఆమెకు పలువురు అధికారులు శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీ లక్ష్మి మాట్లాడుతూ నిజాయితీ బాధ్యతగా విధులు నిర్వర్తిం చారన్నారు. ఎంపీడీవో వీరకిశోర్ మాట్లాడుతూ సీడీపీవో సావిత్రి 43 ఏళ్లపాటు ప్రజలకోసం సేవలు చేయడం గొప్ప విషయమన్నారు. జిల్లాలోని కడప, ప్రొద్దుటూరు, పులివెందుల, మైదుకూరు, పోరుమామిళ్ళ సీడీపీవోలు, బి.మఠం, దువ్వూరు, చాపాడు అంగన్వాడీ కార్యకర్తలు సావిత్రిని ఘనంగా సన్మానించారు.



చాపాడు ప్రాజెక్టు ఐసీడీఎస్ సీడీపీవో సావిత్రిని సన్మానిస్తున్న అధికారులు

గ్రామ కార్యదర్శికి సన్మానం: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ కార్యదర్శి వీరభద్రునికి ఎంపీపీ లక్షుమయ్య, ఎంపీడీవో వీరకిశోర్ శాలువాలు కప్పి పూలమాలలతో సన్మానించారు. ఎన్.ఓబాయపల్లె గ్రామ కార్యదర్శిగా ఉద్యోగం చేస్తున్న వీరభద్రుడు శనివారం పదవీ విరమణ చేశారు.

పొగాకుతో జీవితాల్లో అంధకారం

ప్రొద్దుటూరు రూరల్, మే 31 (ఆంధ్రజ్యోతి): పొగ పీల్చడం, పొగాకు ఉత్పత్తులు వాడటం వలన ఏటా లక్షలాదిమంది జీవితాలను క్యాన్సర్ మహమ్మారి కమ్మేస్తోందని ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేకదినోత్సవ సందర్భంగా కామనూరు పీహెచ్‌సీ పరిధిలోని కామనూరు, చెన్నమరాజుపల్లి, గోపవరం, దొరసాని పల్లి, సోములవారిపల్లి గ్రామాలల్లో ర్యాలీ, అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వాడటం వల్ల ఊపిరితిత్తుల క్యాన్సర్, నోటి, దవడ క్యాన్సర్‌లు, బీపీ, గుండె సంబంధిత వ్యాధులు, ప్రబలుతాయన్నారు. పొగాకు వ్యతిరేక పోరాటం - ఆరోగ్యవంతమైన భవితవత్తు అనే నినాదంతో ప్రజల్లో అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ బీఏ వరప్రసాద్, చంద్రకళ, వైద్యసిబ్బంది శ్రీధర్, మధు, ప్రసాద్, రాధ, గుర్రమ్మ, ఏఎన్ఎంలు నాగ సుహాసినీ, హేమ, ఆశా, ప్రభావతి తదితరలు పాల్గొన్నారు.